NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక మన కోసం మన వార్త



3 లో..

**కేంద్రానికి రూ.3,662 కోట్ల ఎల్ఐసి డివిడెండ్**



3 లో..

**అంబానీని దాటేసిన అదానీ**

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శనివారం 5-10-2024 సంపుటి : 15 సంచిక : 99, పేజీలు 12 వెల : 4/-

# సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలి



**నేటితో డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేయండి**

**జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ ఆదేశం**

**9,090 మంది సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి**

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్ఎల్) సెప్టెంబర్ 30న విడుదలైన సంగతి తెలిసిందే. ఫలితాలు విడుదలైన మరుసటి రోజు నుంచే అంటే అక్టోబర్ 1వ తేదీ నుంచే సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. 1:3 నిష్పత్తిలో ఎంపిక చేసిన అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు హాజరవ్వాలంటూ అభ్యర్థుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు, ఈమెయిల్‌లకు విద్యాశాఖ అధికారులు ఇప్పటికే సమాచారాలు పంపించారు. ఇక ఈ ప్రక్రియను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్టోబరు 5వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అక్టోబరు 3న ఆయన ఈ మేరకు కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మొత్తం 11,062 మంది ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు 9న ఎల్‌బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించేందుకు వీలుగా జిల్లాల్లో వేగంగా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. అందుకు తగిన విధంగా సకాలంలో ధ్రువపత్రాలను పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే 9,090 మందికి సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని విద్యాశాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ముఖ్యమంత్రితో నిర్వహించిన ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ధ్రువపత్రాల పరిశీలన నేటితో ముగియనుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్నీ జిల్లాల్లోని ఆయా కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియకు అభ్యర్థులు హాజరుకావల్సి ఉంటుంది. మార్కులు, రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ ప్రక్రియ రేపటితో ముగుస్తుంది. ఇప్పటికే ఈ జాబితాలు అధికారిక వెబ్‌సైట్‌తోపాటు, డీఈఓ వెబ్‌సైట్లలోనూ అందుబాటులోకి తీసుకొచ్చారు. అభ్యర్థులు డీఈఓలు గుర్తించిన కేంద్రాల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల ఫొటో కాపీలతో హాజరుకావల్సి ఉంటుంది. అంతా సక్రమంగా జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు ఈ నెల 9వ తేదీన నియామక పత్రాలు అందజేసే అవకాశం ఉంది.



## 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

- రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు
- సీఎం బండారం మరోసారి బట్టబయలైంది
- 100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే
- రాబందు ప్రభుత్వంతో రైతులకు ప్రయోజనం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2 లో..

## నాగార్జున పిటిషన్‌పై విచారణ వాయిదా

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి



తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు అక్కినేని నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు గురువారం నాంపల్లి మనోరంజన్ కోర్టులో పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. నాగార్జున పిటిషన్ పై శుక్ర వారం న్యాయస్థానం విచారణ చేపట్టాల్సి ఉండగా వాయిదా పడింది. న్యాయమూర్తి సెలవులో ఉండడంతో విచారణ సోమ వారానికి వాయిదా వేశారు. నాగార్జున పిటిషన్ పై సోమ వారం విచారణ చేపట్టనున్నారు. కాగా అక్కినేని నాగ చైతన్య, సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. నాగచైతన్య, సమంత విడాకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ ఆమె మీడియా ముందు సంచలన ఆరోపణలు చేశారు. అయితే.. నాగార్జున, నాగచైతన్య కలిసి సమంతపై ఒత్తిడి తీసుకొచ్చారని.. అది నచ్చకే ఆమె తన భర్తతో విడాకులు తీసుకుందంటూ కొండా సురేఖ ఆరోపణలు చేయటం సర్వత్రా సంచలనంగా మారింది. ఈ విషయంపై అటు ఇండస్ట్రీ ప్రముఖులంతా విరుచుకుపడుతుండగా.. అటు బీఆర్ఎస్ నేతలు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ పరిణమాలతో కొండా సురేఖ కాస్త వెనక్కి తగ్గి తన వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నా అంటూ ట్వీట్ చేశారు.

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి



కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమైనాయి. తిరుమల శ్రీవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకు ముందు వరిపట్టం చుట్టుకుని పట్టువస్త్రాలు తీసుకుని ఆలయానికి వెళ్లారు. తన సతీమణి నారా భువనేశ్వరితో కలిసి తొలుత బేడి ఆంజనేయస్వామిని ఆయన దర్శించుకున్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈరోజు రాత్రి తిరుమలలోనే బస చేయనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసలు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

## విచారణకు హాజరైన కవిత !

ఢిల్లీ నీలగిరి వార్త ప్రతినిధి



మద్యం కుంభకోనం కేసులో సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌పై నేడు శుక్రవారం ఢిల్లీలోని రోస్ ఆఫ్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఆమ్ ఆద్మీ పార్టీ నేత దుర్గేష్ పాఠక్, విజయ్ నాయర్ కోర్టులో వర్చువల్ గా విచారణకు హాజరయ్యారు. అయితే ఈ కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా, తదుపరి విచారణ అక్టోబర్ 19 వరకు కోర్టు వాయిదా పడింది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీష్ సిసోడియా, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వంటి తదితర నేతలకు ఇటీవలే సుప్రీంకోర్టు బెయిల్ ని మంజూరు చేసిన విషయం అందరికీ తెలిసిందే. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా కోర్టు విచారణలు కొనసాగుతున్నాయి.

## చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు



**సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ**

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.. సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖసీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం అయన సీఎంకు లేఖ రాశారు. అజీజ్ నగర్‌లో తన బంధువుల పేరు మీద ఉన్న ఫామ్ హౌస్‌కు అధికారులను పంపించాలని కోరారు. 'ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో మా నిర్మాణం ఉంటే మార్క్ చేయించండి. మా సొంత ఖర్చులతో ఆ నిర్మాణాలను కూల్చి వేస్తామని మీకు హామీ ఇస్తున్నాను. చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.' అని కేవీపీ స్పష్టం చేశారు.

## అనర్హతకు గురైన నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు

**బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణలో ఉపఎన్నికల అంశం తరుచూ వినిపిస్తోంది. కొన్ని నియోజకవర్గాలకు ఉపఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ నేతలు పదే పదే చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ అయిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో బైపోల్స్ జరుగుతాయనేది గులాబీ నేతల మాట. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం ఖాయమని అంటున్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. తాజాగా చెన్నూరు నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



## రుణమాఫీ చేసి తీరుతాం..

**ఏ ఒక్క రైతు అధైర్యపడొద్దు**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి



రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పుకొచ్చారు. కష్టమైనా.. ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తామని మరోసారి స్పష్టంచేశారు.



వార్త 2లో

## రేవంత్‌రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

- రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు
- రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- తొర్రూరు రైతు ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు

# 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

**రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు**

**సీఎం బండారం మరోసారి బట్టబయలైంది**

**100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే**

**రాబందు ప్రభుత్వంతో రైతులకు ప్రయోజనం లేదు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు**

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు. రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి.. మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి ?? అని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే.. 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో ?? అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎం పై మండిపడ్డారు.

# రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

**రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు**

**రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

**తొర్రూరు రైతు ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు**

**మహబూబాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క %-% సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్దాల పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఆగష్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తామని అన్ని దేవుళ్లపై ఒట్టుపెట్టి మోసగాడిగా మారారని హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మొనగాడు కాదు మోసగాడు అని విమర్శించారు. 31 కుంటి సాకులు చెప్పి రేవంత్ రుణమాఫీ ఎగ్గొడుతున్నారని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోమని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దసరాలోపు రైతుబంధు డబ్బులు ఇవ్వాలని హరీష్‌రావు కోరారు.హామీలు అమలు చేసే వరకూ రేవంత్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఒక్క బస్సు తప్ప రేవంత్ పాలన అంతా తుస్సేనని హరీష్‌రావు విమర్శించారు. రైతులు చనిపోయినా రేవంత్‌కు కనికరం లేదా అని ప్రశ్నించారు. ప్రజల నుంచి నిరసన వచ్చినప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు నిలదీయాలని అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి గుండాగిరిచేస్తే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఊరుకోరని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. పాలకుర్తికి ఇద్దరు ఎమ్మెల్యేలట... అయినా అభివృద్ధి జరగడం లేదని హరీష్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్, అబద్దాలకోరు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శలు చేశారు. ఇవాళ (శుక్రవారం) తొర్రూరులో ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, మాలోతు కవిత, రుణమాఫీ కానీ రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకరరావు మాట్లాడుతూ... సీఎం అయ్యాక రేవంత్‌రెడ్డి అబద్దాలు ఎక్కువ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఎందుకు ఓడించామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. రుణమాఫీ చేసేదాక వదిలిపెట్టామని ఎర్రబెల్లి దయాకర్ రావు హెచ్చరించారు.

# అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

**ఈ దశలో కోర్టు జోక్యం సరికాదు**

**గ్రూప్ 1పై హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు**

**గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై పిటీషన్లపై విచారణ**

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. 2022లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని పేర్కొంటూ జి దామోదర్‌రెడ్డితోపాటు వికారాబాద్, యాదాద్రి, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మరో అయిదుగురు ఈ పిటీషన్లను దాఖలు చేశారు. అంతేకాకుండా తాజాగా నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీలో తప్పులున్నాయని, వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పుల్లా కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. విచారణ సమయంలో ప్రభుత్వం తరపు న్యాయవాది కీలక విషయాలను ధర్మాసనానికి తెలియజేశారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల కీపై అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని ఆయా సబ్జెక్టుల వారీగా నిపుణుల కమిటీకి పంపి, వారు ఆమోదించిన తర్వాతే ఫలితాలు విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ హైకోర్టుకు నివేదించింది. మెయిన్స్ క్వాలిఫై అయిన వారికి త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని తెలిపింది. ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి, టీజీపీఎస్సీ తరఫున ఎం రాంగోపాల్‌రావులు వాదనలు వినిపించారు. గ్రూప్ 1 పరీక్షలు రాసిన 3 లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721, ఆన్‌లైన్ ద్వారా 6,470 అభ్యంతరాలు వచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. వాటిని నిపుణుల కమిటీ పరిశీలించి, కొన్ని సిఫార్సులు చేసింది. వీటిని పరిగణనలోకి తీసుకుని రెండు ప్రశ్నలను తొలగించి కీని విడుదల చేశామని వివరించారు. ప్రస్తుతం పిటిషన్ దాఖలు చేసిన ఐదుగురిలో ఒక్కరే కమిషన్‌కు అభ్యంతరాలు తెలియజేసినట్లు తెలిపారు.

మిగిలినవారు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా కోర్టును ఆశ్రయించారన్నారు. రెండోసారి నోటిఫికేషన్ జారీని సవాల్ చేసిన అభ్యర్థితో పాటు కీని సవాల్ చేసిన పిటిషనర్లలో ముగ్గురు మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు వెల్లడించారు. ప్రశ్నలకు విశ్లేషణాత్మకంగా ఆలోచించి సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఒకరిద్దరికి అర్థం కానంత మాత్రాన అవి తప్పులైనట్లు కాదన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహిస్తున్నామని, ఈ పిటిషన్‌లను కొట్టివేయాలని న్యాయమూర్తిని కోరారు. అయితే గురువారం కోర్టులో వాదనలు పూర్తికాకపోవడంతో తదుపరి విచారణను అక్టోబరు 4కి వాయిదా వేశారు. శుక్రవారం ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత కోర్టు అంతిమ నిర్ణయం ఏం చెబుతుందనేది వేచి చూడాలి.

# ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

**3ఉద్యోగశిక్షణతోపాటు ప్రతినెల రూ.5000 ఆర్థికసాయం**

**కీలక నిర్ణయం దిశగా కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, నీలగిరి వార్త ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగుల కోసం కొత్త పథకం ప్రారంభించింది. పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ పేరుతో ప్రతినెలా నిరుద్యోగులకు రూ.5000 ఆర్థిక సాయం అందించనుంది. కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ పథకం కింద నిరుద్యోగులకు కంపెనీలలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు ఇంటర్న్‌షిప్ అందిస్తోంది. దేశంలో నిరుద్యో సమస్యకు పరిష్కరించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ తీసుకువచ్చింది. 2024 లో కేంద్ర బడ్జెట్ లో ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించింది. ఇండియాలోని టాప్ 500 కంపెనీలలో దేశంలోని 500 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కోటి మంది నిరుద్యోగులకు పథకం కింద ఒకసారి రూ.6000, ఆ తరువాత ప్రతినెలా రూ.5000 ఇంటర్న్‌షిప్ ని ఆర్థిక సాయంగా అందజేస్తామని వెల్లడించారు. ఈ పథకం దశల వారీగా అమలు జరుగుతుంది. మొదటి దశ రెండు సంవత్సరాలు, రెండో దశ మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రక్రియ, అర్హత పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రకారం.. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు యువతకు ఇంటర్న్‌షిప్ లోని 10 శాతాన్ని చెల్లిస్తాయి. కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్‌ఆర్)లో భాగంగా కంపెనీలో ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. ఈ పథకం ద్వారా ఇంటర్న్‌షిప్ పొందాలనుకునే నిరుద్యోగులు ఆన్‌లైన్ పోర్టల్ లో అప్లై చేసుకోవచ్చు. త్వరలోనే ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా ఉద్యోగం పొందాలనుకునే వారి వయసు 21 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి. చదువు పూర్తి చేసినవారికి మాత్రమే ఈ పథకం కోసం అప్లై చేసుకోవాలి. అయితే ఐఐఎం, ఐఐటి, ఐఐఎస్‌ఈఆర్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన వారికి ఈ పథకం వర్తించదు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసినవారు, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసినవారు ఈ పథకానికి అర్హులు. విద్యార్థులకు క్లాస్ రూమ్ చదువులతో పాటు కంపెనీలలో ప్రాక్టికల్ ఉద్యోగ అనుభవం ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా లభిస్తుంది. ఈ పథకం కోసం అక్టోబర్ రెండో వారంలో ప్రభుత్వం అన్ లైన్ పోర్టల్ ప్రారంభించబోతోంది. ఈ పథకంల ప్రభుత్వంతో ఒప్పందం ఉన్న కంపెనీలు ఈ ఆన్‌లైన్ పోర్టల్ లో ప్రత్యేకంగా డాష్ బోర్డ్ కేటాయిస్తాయి. అందులో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, కంపెనీ లొకేషన్, ఉద్యోగం కావాల్సిన విద్యార్హత, ఇంటర్న్‌షిప్ కు లభించే సదుపాయాలు.. ఇలా అన్ని వివరాలుంటాయి. పోర్టల్ అభ్యర్థుల తమ వివరాలు నమోదు చేస్తే.. అదే రెజ్యూమ్ కూడా తయారు చేస్తుంది. ఇంటర్న్‌షిప్ కు అన్ని అర్హతలు కలిగిన అభ్యర్థులు తమకు సూట్ అయ్యే ఏదైనా అయిదు కంపెనీలలో అప్లై చేసుకోవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం దాదాపు రూ.800 కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 7 వరకు ప్రభుత్వం అన్ని అప్లికేషన్లు పరిశీలించి తరువాత నవంబర్ 15 లోగా అభ్యర్థులకు వారి సెలెక్షన్ గురించి తెలియజేయబడుతోంది. డిసెంబర్ 2, 2024 నుంచి ఇంటర్న్‌షిప్ మొదలవుతుంది. మార్చి 2025 లోగా మొత్తం 1.25 లక్షల అభ్యర్థులకు ఇంటర్న్‌షిప్ అందుతుంది.

# కొనసాగుతున్న హైడ్రా తరహా కూల్చివేతలు

**నాగార్జునసాగర్‌లోనూ**

**హైడ్రా తరహా**

**కూల్చివేతలు**

**హైదరాబాద్,**

హైదరాబాద్‌లోనే కాదు నాగార్జున సాగర్‌లోనూ హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పేదోళ్ల ఇండ్లను మున్సిపల్ అధికారులు దౌర్జన్యంతో కూల్చివేస్తున్నారు. సాగర్ పైలాన్‌కు చెందిన ముడావత్ లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంటిపైకి 20 మంది సిబ్బందిని తీసుకొచ్చి మున్సిపల్ అధికారులు భయభ్రాంతులకు గురి చేశారు. వాళ్ల ఇంటిని కూల్చివేశారు. ఈ కూల్చివేతలపై బాధితులు మండిపడుతున్నారు. తమ జాగాలో నిర్మాణం చేపడుతున్న పేదల ఇంటిని మున్సిపల్ కమిషనర్ శ్రీను ఉద్దేశపూర్వకంగానే కూల్చివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అత్యుత్సాహం చూపిస్తూ ఎలాంటి సమాచారం లేకుండా తమ సిబ్బందితో వచ్చి ఇంటిని కూల్చివేయం ఆమానుషమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రేవంత్ రెడ్డి సర్కార్ పేదల కడుపు కొడుతున్నదని మండిపడుతున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడం చాతగాక హైడ్రా పేరుతో పేద ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

# కన్వీనర్ కోటా సీట్లకు వెబ్‌ఆప్షన్లు ప్రారంభం..

**అక్టోబరు 6 వరకు అవకాశం**

**కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ**

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్ల కోసం రెండో రౌండ్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈ రౌండ్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రెండో రౌండ్‌లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. అక్టోబరు 4 మధ్యాహ్నం నుంచి 6వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని ప్రకటనలో తెలిపింది. ఇక కన్వీనర్ కోటా కింద మొదటి రౌండ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు అక్టోబరు 4వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటలోపు కేటాయించిన మెడికల్ కాలేజీలో చేరాల్సి ఉంటుందని యూవర్సిటీ పేర్కొంది. మరోవైపు మేనేజ్‌మెంట్ కోటా కింద మొదటి దశ కౌన్సెలింగ్‌లో ఎంబీబీఎస్ సీట్లను దక్కించుకున్న విద్యార్థుల వివరాలను కూడా కాళోజీ ఆరోగ్య యూనివర్సిటీ గురువారం ప్రకటించింది. కాలేజీల వారీగా అడ్మిషన్లు పొందిన విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఆర్మీ కేటగిరీ కన్వీనర్ కోటా సీట్ల ప్రాధాన్య క్రమాన్ని సైనిక్ వెల్ఫేర్ బోర్డు ప్రకటించింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 447 మంది అర్హత సాధించారు. 31 మందికి సరైన పత్రాలు లేవని వెల్లడించింది. మొత్తంగా 478 మంది అభ్యర్థుల ప్రాధాన్య క్రమాన్ని విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీకి అందించింది. ఈ మేరకు హెల్త్ వర్సిటీ తాజా ప్రకటన విడుదల చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్యాంకుల్లో 1511 పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పెరిగింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు అక్టోబర్ 4వ తేదీతో తుది గడువు ముగియనుంది. తాజా ప్రకటనతో ఆన్‌లైన్ దరఖాస్తులకు అక్టోబర్ 14వ తేదీ వరకు అవకాశం ఇస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

# తెలంగాణ రాష్ట్రంలో రెండ్రోజులు వానలు

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!**

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలో రెండ్రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్లు జారీ చేసింది. శనివారం నిజామాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్లు జారీ చేసింది. హైదరాబాద్లో రెండ్రోజుల పాటు మబ్బు పట్టి ఉంటుందని, మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. పొద్దున ఎండ.. సాయంత్రం వానరాష్ట్రంలో పొద్దునంతా ఎండ కొట్టగా.. సాయం త్రం కాగానే ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ సిటీ సహా పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గురువారం నల్గొండ, నాగర్కర్నూల్ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, మెదక్, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షం పడింది. అత్యధికంగా నాగర్కర్నూల్ జిల్లా వేల్తూరులో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో 7 సెంటీ మీటర్లు, ఎర్రారంలో 6.7, కోదండాపురంలో 6.3, నిర్మల్ జిల్లా అబ్దుల్లాపూర్లో 6.1, నల్గొండ జిల్లా చలకుర్తిలో 5 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ సిటీలో పలు చోట్ల మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. అంబర్పేటలో 2.3 సెంటీమీటర్లు, కంచన్బాగ్లో 2.1, ఆస్మాన్ఘర్లో 1.9, చంపాపేట్లో 1.9, హిమాయత్నగర్లో 1.7, ఎల్బీనగర్లో 1.4 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం రికార్డయ్యింది.



NEELAGIRI VARTHA TELUGU DAILY నీలగిరి వార్త తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# మహిళలకు గౌరవం, రక్షణ

మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై జస్టిస్ హేమా కమిటీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో– సినిమా రంగంలోని మహిళలకు గౌరవమూ, రక్షణ చేకూర్చే చర్యలపై మరొకసారి చర్చ జరుగుతోంది. అవకాశాల కోసం పోటీ పడే ఈ రంగంలో ఆ అభిలాషనే ఆసరాగా తీసుకొని కాస్టింగ్ కౌచ్‌కు పాల్పడుతున్న సంఘటనలపై చాలాకాలంగా నిరసన వ్యక్తమవుతోంది. 2006లో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ %"% ఇలా అన్ని చోట్లా పెద్దఎత్తున మీటూ ఉద్యమం జరిగింది. తమకు ఎదురైన




లైంగిక వేధింపులపై ఎందరో బాధిత మహిళలు గొంతెత్తారు. ఆ తరువాత, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు వంటివి తప్ప దాదాపుగా ఏ పరిశ్రమలోనూ విచారణ జరపలేదు, ఎలాంటి నిర్దిష్ట చర్యలూ చేపట్టలేదు.కేరళలో 2017 ఫిబ్రవరిలో భావన అనే నటిపై కారులోనే కొందరు లైంగిక దాడికి ప్రయత్నించటం, ఆమె తప్పించుకొని రెండోరోజు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిన నేపథ్యంలో– చిత్ర పరిశ్రమలో జరుగుతున్న లైంగిక వేధింపులపై పలువురు స్పందించారు. విమెన్ వింగ్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యుసిసి) ఏర్పడి, ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు వినతిపత్రం ఇచ్చారు. వామపక్ష ప్రభుత్వం వెంటనే స్పందించి,

హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ కె.హేమ నేతృత్వాన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ముందుకు నేరుగా వచ్చి మాట్లాడటానికి కొంతమంది వెనకాడుతున్నారని తెలిశాక– ఫిర్యాదుదారుల వివరాలు, విషయాలూ ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టబోమని, ఏ రూపంలోనైనా తమకు వాంగ్మూలాలు అందజేయవచ్చునని జస్టిస్ హేమా కమిటీ ప్రకటించింది.

ఎక్కువమందిని కలవటానికి, వారి ఫిర్యాదులు నమోదు చేయటానికి ప్రాధాన్యం ఇచ్చింది. రెండేళ్ల పాటు విచారణ జరిపి, 2019 డిసెంబరు 31న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికను బయటపెట్టమని కొందరు డిమాండు చేయగా– అంశాల్లోని సున్నితత్వం, ఫిర్యాదుదారుల గోప్యత తదితర కారణాల వల్ల నివేదిక బహిరంగ వెల్లడికి జస్టిస్ హేమ కమిటీ ఒప్పుకోలేదు. సున్నిత అంశాలను మినహాయించి, మిగతా అంశాలను వెల్లడించాల్సిందిగా ఇటీవల హైకోర్టు ఆదేశించటంతో ఆగస్టు 17న ఈ నివేదిక బహిర్గతమైంది.జస్టిస్ హేమా కమిటీ ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావించింది. మలయాళ సినిమా పరిశ్రమలో కొంతమంది మగ దర్శకుల, నటుల పెత్తనం సాగుతోందనీ ప్రశ్నించేవారిపై అనధికార నిషేధం కొనసాగుతోందనీ మహిళా నటులపై లైంగిక వేధింపులు సాగుతున్నాయనీ సర్దుకుపోవడం, రాజీపడడం అనేది ఒక సూత్రంగా అమలు చేయబడుతోందని వివరించింది. జూనియర్ నటుల పట్ల తీవ్రమైన వివక్ష ఉందని, పని ప్రదేశాల్లో బట్టలు మార్చుకోవటానికి కానీ, కాలకృత్యాలు తీర్చుకోవటానికి కానీ తగిన ఏర్పాట్లు ఉండడం లేదని పేర్కొంది. చిన్న నటులతో రాతపూర్వక ఒప్పందాలు ఉండడం లేదని, ఎక్కువ పని చేయించుకొని తక్కువ వేతనాలు ఇస్తున్నారని తెలిపింది. ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించింది. నాలుగేళ్ల క్రితం నివేదిక తనకు అందిన నాటి నుంచి సినీ పరిశ్రమలో మహిళలకు రక్షణ చర్యలను ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేపట్టింది. నిర్మాతల మండలితో, దర్శకులతో సంప్రదింపులు జరిపి, షూటింగ్ ప్రదేశాల్లో మహిళలకు తగు సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకొంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే ప్రధాన ఉద్దేశంగా ఉన్న కొన్ని శక్తులు ఈ నివేదికలోని సున్నితాంశాలపై రచ్చ చేస్తున్నాయి.

NEELAGIRI VARTHA TELUGU DAILY నీలగిరి వార్త తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రతీ ఐదు రోజులకు ఓ కుబేరుడు

## దేశంలో కొత్తగా పుట్టుకొస్తున్నారు

## చైనాలో తగ్గిన సంఖ్య

## షారుక్ ఖానుకు తొలిసారి చోటు

## పిన్న వయస్సుల్లో జెప్టో వ్యవస్థాపకులు

న్యూఢిల్లీ :

దేశంలో అధిక ధరలతో ఓ వైపు పేదలు, మధ్యతరగతి ప్రజల ఆదాయాలు హరించుకుపోతుంటే.. మరోవైపు సంపన్నుల ఆదాయాలు కోట్ల రూపాయాల్లో పెరిగిపోతున్నాయి. భారత్‌లో ప్రతీ ఐదు రోజులకు ఒక్క కుబేరుడు పుట్టుకొస్తున్నారని హురున్ ఇండియా వెల్లడించింది. గతేడాది వీరి సంఖ్య 29 శాతం పెరిగిందని హురున్ ఇండియా వ్యవస్థాపకులు అనస్ రెహమాన్ జునైద్ వెల్లడించారు. దేశంలో రికార్డ్ స్థాయిలో 334 మంది బిలియనీర్లు నమోదయ్యారని తెలిపారు. మరోవైపు చైనాలో బిలియనీర్ల సంఖ్య 25 శాతం పడిపోయింద న్నారు. జులై 31 నాటి గణాంకాలను ఆధారంగా చేసుకొని హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024 నివేదికను ప్రకటించింది. గౌతం అదానీ అగ్రస్థానంలో నిలువగా.. ముకేష్ అంబానీ రెండో స్థానానికి పడిపోయారు. మొదటిసారిగా బాలివుడ్ నటుడు షారుఖ్ ఖాన్ హురున్ ఇండియా రిచ్ లిస్ట్‌లో చోటు సంపాదించారు. ఐపిఎల్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌లో తాను వాటాలు కలిగి ఉండడంతో వాటి విలువ పెరిగింది. దాంతో మొత్తంగా రూ.7,300 కోట్లతో ఈ లిస్ట్‌లో స్థానం సంపాదించారు.

గతేడాది అదానీ సంపద 95 శాతం పెరిగి రూ.11.61 లక్షల కోట్లకు చేరింది. అంబానీ సంపద రూ.10.14 లక్షల కోట్లుగా ఉంది. గత ఐదేళ్లుగా శివ్ నాడార్, సైరస్ ఎస్ పూనావాలా అండ్ ఫ్యామిలీ, గోపిచంద్ హిందుజా అండ్ ఫ్యామిలీ, డీమాట్ అధినేత రాధాకిషన్ దమానీ అండ్ ఫ్యామిలీ టాప్ 10 స్థానాల్లో ఉన్నారు. సినీ ప్రముఖుల విషయంలో జూహీ చావ్లా, హతిక్ రోషన్, అమితాబ్, కరణ్ జోహార్ టాప్–5లో నిలిచారు. ఈ జాబితాలో జెప్టో వ్యవస్థాపకుడు 21 ఏళ్ల కైవల్య వోహ్రా అతి పిన్న వయసులోనే బిలియనీర్‌గా నమోదయ్యారు. ఆ సంస్థ మరో సహ వ్యవస్థాపకుడు 22 ఏళ్ల అదిత్ పలిచా ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు.



# కేంద్రానికి రూ.3,662 కోట్ల ఎల్ఐసి డివిడెండ్



న్యూఢిల్లీ :

ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) కేంద్రానికి రూ.3,662.17 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎల్‌ఐసి సిఇఒ, ఎండి సిద్ధార్థ మోహంతి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి గురువారం అందించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ డివిడెండ్‌ను ప్రకటించింది. ఆగస్టు 22న జరిగిన ఎల్‌ఐసి వార్షిక జనరల్ బాడీ మీటింగ్‌లో దీనికి ఆమోదం తెలిపారు. ఎల్‌ఐసిలో కేంద్రానికి ప్రస్తుతం 96.50 శాతం వాటా ఉంది.

# వగ్లోబల్ ఫార్మా లీడర్‌గా భారత్ : మంత్రి జితిన్ ప్రసాద

న్యూఢిల్లీ :

భారత్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ గమ్యస్థానంగా, గ్లోబల్ ఫార్మా లీడర్‌గా ఎదుగుతోందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలో ఏర్పాటు చేసిన ఫార్మా అండ్ హెల్త్‌కేర్ ఎగ్జిబిషన్ ఐపెక్స్ 2024 అంతర్జాతీయ ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ 400 పైగా భారత ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఔషధ రంగం భారత జిడిపికి గణనీయమైన మద్దతును అందిస్తుందని జితిన్ పేర్కొన్నారు. 2023–24 ఫార్మా ఎగుమతుల్లో 9 శాతం వృద్ధి చోటు చేసుకుందన్నారు.




# అంబానీని దాటేసిన అదానీ

## హురున్ ఇండియా 'కుబేరుల జాబితా' వెల్లడి

న్యూఢిల్లీ :

భారత్‌లో అత్యంత కుబేరుడిగా గౌతం అదానీ నిలిచారు. ఇంతక్రితం ఈ స్థానంలో ఉన్న ముకేష్ అంబానీ రెండో స్థానంలో ఉన్నారు. దేశంలో అత్యంత సంపన్నుల జాబితాను హురున్ ఇండియా గురువారం విడుదల చేసింది. అందులో 62 ఏళ్ల గౌతమ్ అదానీ రూ.11.6 లక్షల కోట్ల సంపదతో మొదటి స్థానంలో ఉన్నారు. ముకేష్ అంబానీ రూ.10.1 లక్షల కోట్ల సంపద కలిగి ఉన్నారు. ఈ జాబితాలో తొలిసారి బాలివుడ్ నటుడు షారుఖ్‌ఖాన్‌కు చోటు దక్కింది. ఆయన రూ.7,300 కోట్ల ఆదాయాన్ని కలిగి ఉన్నారు. శివ్ నాడార్, కుటుంబం రూ.3.1 లక్షల కోట్లతో 3వ స్థానంలో, సైరస్ పునావాలా కుటుంబం రూ.2.89 లక్షల కోట్లు (4), దిలిప్ సింఘ్వీ రూ.2.49 లక్షల కోట్లు (5), కుమార్ మంగళం బిర్లా రూ.2.35 లక్షల కోట్లు (6), గోపిచంద్ హిందుజా కుటుంబం రూ.1.92 లక్షల కోట్లు (7), రాధాకృష్ణ దమాని రూ.1.90,900 కోట్లు (8), అజిమ్ ప్రేమ్‌జీ కుటుంబం రూ.1.90,700 కోట్లు (9), నిరజ్ బజాజ్, కుటుంబం రూ.1.62 లక్షల కోట్లు (10) సంపదతో వరుస స్థానాల్లో నిలిచారుు.




# శ్రీవారికి సొంతంగా డైరీ ఏర్పాటు చేయాలి : శివ కుమార్ యాదవ్

**రోజుకి 30 టన్నుల నెయ్యి తయారీ చేసేందుకు అవకాశం ఉంది...**

**తిరుమల డెయిరీలో 10 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలదు...**

**అపోహలకు,అపార్థాలకు తావులేకుండా,నెయ్యిని ఉత్పత్తి జరగాల్సిందే...**

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందన్న ఆరోపణలు హిందువుల మనో భావాలను తీవ్రంగా ప్రభావితం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ ఘటన పై సిట్ విచారణ సాగు తోంది.ఇదేసమయంలో సుప్రీంకోర్టు కూడా ఈ ఘటనను తీవ్రంగానే పరిగణించింది.ప్రస్తుతం ఈ కేసు పై కూడా విచారణ కొనసాగుతోంది. అయితే..నెయ్యి కల్తీ ఘటన వ్యవహారం పై నిరసనలు,ప్రజాస్వామ్యయుత ధర్నాలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో శుక్రవారం నాడు బీసీవై పార్టీ యువ నాయకులు శివ కుమార్ యాదవ్ శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజుకి 30 టన్నుల నెయ్యి తయారీ చేసేందుకు అవకాశం ఉందని..కానీ,ఈ దిశగా ఎవరూ అడుగులు వేయలేదని అన్నారు. తిరుమల సొంతంగా ఏర్పాటు చేసుకునే డెయిరీలో 10 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం కూడా ఉందన్నారు.లడ్డూ ప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యిని సొంతంగా తయారు చేసుకునేందుకు తిరుమలకు అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు.శ్రీవారికి ఇప్పటికే వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న తిరుమల శ్రీవారికి సొంతంగా డెయిరీ ఏర్పాటు చేస్తే..ఎలాంటి అపోహలకు,అపార్థాలకు తావులేకుండా..నెయ్యిని ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.లడ్డు ప్రసాదం సహా, పూజా నెయ్యి కూడా పవిత్రంగా నిర్వహించవచ్చునని శివకుమార్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోలీస్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన ఫి.ఏ.ఎఫ్ నాయకులు

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు చార్జిషీట్లను : కొత్తపల్లి విజయ్ కుమార్**

**దళితుల పట్ల సానుకూలంగా స్పందించాలి : ఆదిమూలపు అనిల్ రాజ్**

**పోలీసులు సానుకూలంగా స్పందించారు : కంచర్ల నాగేశ్వరావు గౌడ్**

బ్యూరో ఇంచార్జ్ (కె.యన్ .ఆర్ .గౌడ్ ) : నీలగిరి వార్త

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకరరావుకలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించిన పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్.అనంతరం చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో దళితులపైన జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని న్యాయం కోసం సిఐ.కి మెమోరాండం ఇచ్చామన్నారు. అంతేకాకుండ నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏవైతే పెండింగ్ లో ఉన్నాయో తదుపరి కార్యాచరణ చేపట్టి త్వరగా చార్జ్ షీట్ వేసి దోషులకు కఠిన శిక్షపడేలా బాధితులకు న్యాయం జరిగేలా న్యాయం చేయాలని సి.ఐ.కి విన్నవించడం జరిగిందన్నారు.అనంతరంపెద్దారవీడు సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ ను,దోర్నాల సబ్ ఇన్స్పెక్టర్ లను మర్యాదపూర్వకంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ ఆదిమూలపు అనిల్



రాజ్ లుక్కీ శాలువాలు కప్పి,పూలదండలు వేసి ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం దోర్నాల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆదిమూలపు అనిల్ రాజ్ మాట్లాడుతూ ఇరువురు సర్కిల్ ఇన్స్పెక్టర్లను దళితుల పట్ల సానుకూలంగా స్పందించాలని,దళితుల సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని,దళితుల పై కఠినంగా వ్యవహరించే వారి పై చర్యలు తీసుకొని దళితులకు రక్షణ కల్పించాలటూ పలు అంశాల పై సంబంధిత అధికారులతో చర్చించినట్లుగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి పిఏఎఫ్ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కంచర్ల నాగేశ్వరావు గౌడ్,కొమ్మునూరి సురేష్ ,కుంపటి సురేష్ లు తదితరులు పాల్గొన్నారు.



# కారుణమయుడు కాకా








అయిన స్వతంత్ర సంగ్రామం నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు ఎన్నో లాఠీ దెబ్బలు తట్టుకొని, నిరోధాలు నిర్బంధాలను చవిచూశారు. తుపాకి గుండ్లకు ఎదురు నిలిచి జైలు గోడలను తరగతి గదులుగా భావించి, కష్టన ష్టాలు ఓర్చి పేదలకు పెద్ద దిక్కుగా నిలిచారు. చిన్న వయసులో తండ్రి. మరణంతో కుటుంబ బాధ్యత చేపట్టారు. భవన నిర్మాణ కూలీగా పనులు చేస్తూ, కాంట్రాక్టు పనులు పట్టుకొని అంచెలం చెలుగా ఎదుగుతూ అపార మైన సామాజిక స్పృహతో అనేక ఉద్యమాల్లో పాలుపంచుకుంటూ సమాజ నిర్మాణానికి ఇటుకలుగా మారారు. అట్టడుగు స్థాయిలో ఆరని ఆకలితో దుర్భర జీవితం గడిపిన నీడలేని నిరు పేదలకు కార్మికులకు కర్షకులకు గూడును అందించి ప్రజల గుండెల్లో కొలువైన మనసున్న మహావీర నేతగా గడ్డం వెంకటస్వామి అలియాస్ గుడిసెల వెంకటస్వామి, కాకాగా నిలిచిపోయారు. ఆయన 1929 అక్టోబర్ 5న జన్మించారు. తన 12 ఏళ్ల వయసులో జాతిపిత మహాత్మా గాంధీని చూసి నిరాడంబరంగా బ్రతకాలని నిర్ణయించుకున్నారు. నిజాం సంస్థానంలో మొదటిసారి కాంగ్రెస్ విభాగాన్ని స్థాపించిన రామానంద తీర్థ వంటి వ్యక్తులు తనకు ఆదర్శ ప్రాయం అని, కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా మారడానికి ప్రేరణ అని అనేక సందర్భాలో చెబుతుండేవారు కాకా. స్టేట్ యూత్ కాంగ్రెస్ లో చేరి అనంతరం జరిగిన స్టేట్ కాంగ్రెస్ మొదటి సమావేశంలో పాల్గొని నిజాంకు వ్యతి రేకంగా జరిగిన సత్యా గ్రహ ఉద్యమంలో పాలుపంచుకున్నారు. ఆ ధైర్య సాహసాలు చూసిన నాటి కాంగ్రెస్ పెద్దలు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా వెంకటస్వామిని నియమించారు.

## పేదలకు బాసటగా నిలిచి..

నిజాం కాలంలో గ్రామాల్లో జాగీర్దార్లు, భూస్వామ్య శక్తుల దౌర్జన్యాలు, పెత్తనం పెరిగిపోయి ప్రజలు గ్రామాల్లో బ్రతకలేక హైదరాబాద్ నగరానికి వలసలు వెళ్లే వారి సంఖ్య పెరుగుతూపోయింది. గ్రామాల్లో వ్యవసాయంపై ఆధారపడిన పేదలు. మహానగరంలో రిక్షాలు, తోపుడు బండ్లు, గుర్రపు బండ్ల పై ఆధారపడటం అత్యధికులు కూలీలుగా జీవించడం జరిగింది. ప్రభుత్వ భూములు, పలువురు ఆక్రమించిన భూముల్లో గుడిసెలు వేసుకున్న నోరులేని నిరుపేదలను అదిరించి బెదిరించి అందినకాడికి దోచుకునే గుండాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోయింది. డబ్బులు ఇవ్వాలని పేదలపై దాడులు చేయడం గుడిసెలను కూల్చడం అగ్నికి ఆహుతి చేయడం సర్వసాధారణంగా మారిపోయిన పరిస్థితులలో కాంగ్రెస్ నాయకుడిగా పేరున్న కాకా నిరుపేదలకు కనిపించారు. నిరు పేదల సమస్యలు విన్న కాకా పేదలకు అండగా నిలిచి కొండంత ధైర్యాన్నిచ్చి జులుం చేసే వారిపై దాడికి ప్రతిదాడి చేయడంలో ప్రేరణ ఇచ్చారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నిరు పేదలు నివసించడానికి నిజాం వారసులతో అలాగే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి బీద బిక్కి జనాలకు బాసటగా నిలిచి నీడ కల్పించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం 1949లో మొదటిసారి జాతీయ గుడిసెల సంఘం స్థాపించి హైదరాబాద్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన బషీర్ బాగ్ పోరాటాన్ని మూడు లక్షల మందితో నిర్వహించి వేలాది ఎకరాల భూమిని నాలుగు లక్షలకు పైగా నిరుపేద కుటుంబాలకు అందించారు. అంతకుముందే పేదల ఉద్యమం ఉధృతం అవుతు జరిగిన పోరాట సమయంలో జరిగిన కాల్పుల్లో కొందరు మృతి చెందగా కాకా తీవ్రమైన గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. భూస్వామ్య గుండాలు కిరాయి హంతకులు కాకా పై పగతో కక్ష సాధింపు చర్యలకు పాలుపడడం నిత్యకృత్యంగా మారిపోయిన.. ఎవరికీ తలవంచక తను నమ్మిన సిద్ధాంతం కోసమే నిజాయితీగా ఉంటూ ఆదర్శమూర్తిగా నిలిచారు.

## సింగరేణితో ప్రత్యేక అనుబంధం..

సిర్పూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం తదనంతరం ఐఎన్టీయుసీ వైస్‌ప్రెసిడెంట్ గా, రాష్ట్ర అధ్యక్షుడిగా, కార్మిక నేతగా నిర్మాణ కార్మికులతో కలిసి పోరాటాలు చేయడం, సిద్ధిపేట నుండి ఎంపీగా గెలిచి తెలంగాణ ఇవ్వాలని పార్లమెంట్ వేదికగా మొదటిసారి కాకా గళం వినిపించారు. జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ సదస్సులో పాల్గొన్నారు. కేంద్ర కార్మిక పునరావాస పౌర సరఫరాల శాఖ సహాయ మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, పెద్దపల్లి ఎంపీగా గెలిచి కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రిగా, కేంద్ర జౌళి శాఖ మంత్రిగా (స్వతంత్ర హోదా) బాధ్యతలు చేపట్టారు. ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రైవేట్ కార్మికుల కోసం పెన్షన్ పథకం అమలు చేశారు. సింగరేణి కార్మికులతో పెనవేసుకున్న పేగు బంధం కాకాది కార్మికుల కోసం కాకా ఎంతో కష్టపడ్డారు. కార్మికులు కార్మిక ప్రాంత ప్రజలు నేటికీ వారి కుటుంబాన్ని గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారు. 1990ల్లో నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థ మూతపడే స్థితికి చేరుకుంటున్న సమయంలో కాకా ప్రత్యేక చొరవ చూపి ఎన్టీపీసీ ప్రతినిధులతో మాట్లాడి 400 కోట్ల రూపాయల రుణం అందించడం కార్మికులు శ్రమించడంతో సిరుల మాగాణిగా సింగరేణి నిలిచింది. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కాకాకు నేరుగా పరిచయం, ఆయన అడుగుజాడల్లో నడిచి వారి మాటలకు అక్షర రూపం ఇస్తూ బడిపిల్లలకు బాసటగా నిలుస్తూ, కళాశాలలను నిర్మించారు. గత ఐదు దశాబ్దాలుగా ఎంతో మందికి ఉచిత విద్యను అందించడంతో పాటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అండగా నిలిచింది గడ్డం కుటుంబం. ఇలా అనునిత్యం పేద ప్రజలకు చేయూతనిచ్చిన కాకా ఎనిమిది పదుల వయస్సులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూసి 2014 డిసెంబర్ 22న తుదిశ్వాస విడిచారు. తండ్రి మరణం తర్వాత కూలీగా తన ప్రస్థానం మొదలు పెట్టి 'దేశ మంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అని ప్రజల కోసం పనిచేసి పరితపించిన నేత దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసుకునే తీరు అందరికీ ఆదర్శంకావాలి...

(నేడు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి..)

అనిల్ భగత్
జర్నలిస్ట్...

# ఈ విజయం స్ఫూర్తితో ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుందాం : గౌతు సత్యేంద్ర బాబు

**కాంగ్రెస్ పెట్టిన 48 గంటల గడువుకు దిగివచ్చిన విశాఖ ఉక్కు : షేక్ సైదా**

**ప్రధాని మోదీ ప్రభుత్వం మెడలు వంచేది కాంగ్రెస్ పార్టీనే : పాలపర్తి విజేష్ రాజ్**

**ఉద్యమాలకు ప్రభుత్వాలు దిగి రాక తప్పదు : రీహనా భాను**

**కొండేపి,కనిగిరి,దర్శి కాంగ్రెస్ సుడిగాలి పర్యటన**

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వంలోకొండేపి,కనిగిరి,దర్శి మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలతో సుడిగాలి పర్యటనతో పశ్చిమ ప్రకాశంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకురావడానికి విశేషంగా కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీసీసీ జనరల్ సెక్రెటరీ,ప్రకాశం జిల్లా పీసీసీ ఇంచార్జ్ గౌతు సత్యేంద్రబాబు పాల్గొన్నారు.మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ముఖ్య నేతలకు అడుగడుగునా ప్రజానీరాజనాలతో కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు.ముందుగా వళ్ళూరులోని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తరువాత కొండేపి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నియోజకవర్గ బాధ్యులు "పసుమర్తి సుధాకర్ " అధ్యక్షతన నియోజకవర్గ నేతలతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎన్నికలలో తనకు తోడ్పాటు అందించిన నాయకులకు,అతిథులుకు సుధాకర్ సత్కరించారు.మధ్యాన్నం కనిగిరి నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు " దేవరపల్లి సుబ్బారెడ్డి " అధ్యక్షతన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.నియోజకవర్గ నేతలతో చర్చలు జరిపారు.దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు " పుట్లూరి కొండారెడ్డి " అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.నియోజకవర్గ నాయకులకు,మండల నాయకులకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఏ విధంగా ముందుకు వెళ్ళాలో దిశానిర్దేశం వారు చేశారు.ప్రతి నియోజకవర్గ మరియు మండల కమిటీలు త్వరలోనే ఏర్పాటు చేసుకొని ప్రజలలోకి వెళ్ళాలి అని ముఖ్య నేతలు పేర్కొన్నారు. మిగిలిన నియోజకవర్గ ఇన్చార్జిలను త్వరలోనే నియమిస్తాం అని,ఇన్చార్జిలు ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని,నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ నేతలు తీర్మానం చేశారు.సభాధ్యక్షులు " షేక్ సైదా " మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందంటూ ఆయన తెలిపారు. తదుపరి సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి " పాలపర్తి విజేష్ రాజ్ " మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి క్షణాలలో అక్కడ ఉంటున్నారు అని ఆయన గుర్తు చేశారు. చివరగా ముఖ్యఅతిథి పీసీసీ జనరల్ సెక్రెటరీ,ప్రకాశంజిల్లా పీసీసీ ఇంచార్జ్ " గౌతు సత్యేంద్రబాబు " మాట్లాడుతూ కాంగ్రెస్ పెట్టిన 48 గంటల గడువుకు దిగివచ్చిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ యాజమాన్యం తొలగించిన 4,200మంది ఒప్పంద కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయమని ఆయన ప్రసంగించారు. అంతేకాకుండా స్టీల్ ప్లాంట్ కార్మికులకు కాంగ్రెస్ మాట ఇస్తుందని, మీ పక్షాన కాంగ్రెస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఇవ్వాళ కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన పోరాడి గెలిచామని, ఇదే స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వం మెడలు వంచి మన ఆత్మగౌరవం విశాఖ ఉక్కును పరిరక్షించుకుందామన్ని ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి అధికార ప్రతినిధి మన్నాం ప్రసన్నరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు,బొడ్డు సతీష్, వేల్పుల రాజశేఖర్,ఆలోకి మస్తాన్,బాలసాని కోటేశ్వరరావు,కనిగిరి పట్టణ నాయకులు మహబూబ్ పీరా,అంకయ్య,కొండేపీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి, దర్శి నియోజకవర్గ నాయకులు కార్నా పుల్లరెడ్డి, కొప్పుల సాయి,యద్దనపూడి చిన్న కోటయ్య ఆయా నియోజకవర్గాల మరియు ఆయా మండలాల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

# సార్వజనిక హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా విక్రమ్ సింహారెడ్డి



**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
సార్వజనిక కోహీర్ హిందూ ఉత్సవ కమిటీ కోహీర్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా గడ్డమీద విక్రం సింహారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా రాచూరి కనుక రత్నం, ఉపాధ్యక్షులుగా అల్లోల్ శ్రీనివాస్, లగ్గేరి జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ముక్క శ్రీనివాస్, కార్యదర్శులుగా నాగారపు యాదవులు, మద్దూరి జగదీశ్వర్, కోశాధికారిగా పట్నం మాణిక్యం, కార్యనిర్వహణ సభ్యులుగా కుమ్మరి నర్సిములు, ఎరుకలి అశోక్, చరణ్‌గౌడ్, శ్రీధర్ చారి, కమ్మరి పవన్‌కుమార్, చాకలి శివశంకర్, హస్నాబాద్ నాగరాజు,పోతనగారి శ్రీనివాస్, మ్యాదరి వెంకటేష్, ముఖ్య సలహా దారులు రాచురి చంద్రశేఖర్, ప్రభుగారి శాంత్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముద్దెడి సుభాష్‌రెడ్డి, మల్లయ్య ఆచారి, బస్వరాజ్ స్వామి, బోగ బస్వరాజ్, దశరథ్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అశోక్ తివారి, శరణప్ప, కృష్ణ రిపోర్టర్, చంద్రయ్య, గొల్ల నర్సిములు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారాయి తయారు చేసిన వారిపై కేసు నమోదు





**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 5**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నాటు సారాయి తయారుచేసిన వారిపై కేసు నమోదు చేశారు మండల పరిధిలోని మామిళ్ల మడవ మరియు చుట్టుపక్క తండాలలో శుక్రవారం తుంగతుర్తి సీఐ శ్రీను మద్దిరాల ఎస్సై వీరన్నల ఆధ్వర్యంలో నాటు సారాయి తయారు చేసేవారి అమ్మేవారి గురించి తనిఖీలు చేసి సారాయి తయారు చేయుటకు నిల్వచేసిన100 లీటర్ల పానకం పారపోసి ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగింది అనంతరం సిఐ శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత నాటు సారాయి తయారు చేయుటకు ఉపయోగించే నల్ల బెల్లం పటికి అక్రమంగా రవాణా చేసినా తయారుచేసినా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఎక్సైజ్ ఆఫీసర్స్ తుంగతుర్తి ఎక్సైజ్ ఆఫీసర్ మూర్తి సూర్యాపేట టౌన్ ఎక్సైజ్ ఆఫీసర్ సురేంద్ర బెనర్జీ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారి రామకృష్ణ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ నుసీజ్ చేసిన పోలీసులు

**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 5**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగినది మండల పరిధిలోని ముకుందాపురం జి కొత్తపల్లి వాగు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను మద్దిరాల ఎక్స్ రోడ్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై వీరన్న తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 31వరకు ఓపెన్ ఇంటర్ ప్రవేశ గడువు పెంపు

**నాంపల్లి నీలగిరి వార్త ఆక్టోబర్ 04:**



2024 -25 విద్యా సంవత్సరంలో ఓపెన్ ఇంటర్ లో ప్రవేశాలు పొందేందుకు ప్రభుత్వం మరోమారు గడువును పెంచినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు ఈనెల 31లోపు ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు అభ్యాసకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాల కోసం అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ 9160 38 9007 ను సంప్రదించాలని ఆయన కోరారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- జీవితంలో మంచి గోల్స్ పెట్టుకొని వాటిని సాధించే విధంగా కృషి చేయాలి
- వీలైతే దేశానికి సేవ చేయండి.. కానీ దేశానికి భారం కాకూడదు.
- డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టడంలో యువతదే కీలక పాత్ర



**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
యువత ఎక్కువగా చెడు మార్గంలో నడవడానికి ప్రధాన కారణం సినిమాలేనని, సినిమా చూపించే చెడుకు ప్రభావితం కాకుండా దానిలోని నీతిని గుర్తించాలన్నారు. ఒక వ్యక్తి జీవితంలో మొదటి 25 సంవత్సరాలు చాలా కీలకం అని కష్టపడి చదివి గోల్స్ ను నెరవేర్చుకున్నట్లైతే జీవితం చాలా అందంగా ఉంటుందని మాదకద్రవ్యాల నిరోధక శాఖ డిఎస్పీ



పుష్ప కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కా సిగరెట్, వంటి వాటికి బానిసలైతే సర్వస్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మన తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చేదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. విద్యార్థిని , విద్యార్థు లుగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని నెరవేర్చుకునే దిశగా కృషి చేయాలి. అంతేగాని అనవసర చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు దేశానికి భారంగా మిగలకూ డదన్నారు. భారత దేశ పౌరులుగా పుట్టడం మన అదృష్ట మని, భారత పౌరులుగా దేశానికి ఏదోరకంగా ఉపయో గపడాలి అన్నారు. నూతన చట్టాల గురించి అవ గాహన కలిగి మంచి మార్గంలో నడవాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ కాశీనాథ్, జాగృతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి, మహిళ ఎస్ ఐ హారిక మాస్టర్ మైండ్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డుల సర్వే నిర్వహణ

**కుటుంబాల సమగ్ర సమాచారంతో సర్వే చేయనున్నట్లు వెల్లడి**

**మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 04:**

మెదక్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో,అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ఫతే నగర్ 20 వ వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వయంగా కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. సర్వే పగడ్బందీగా నిర్వహణకు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువ (బిపిఎల్) దారిద్ర్య రేఖ కు ఎగువ (ఏపిఎల్)తో



సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి సంబంధిత కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా దేశస్థాయి లో ఆధార్ కార్డుకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 289 కుటుంబాలు లక్ష్యంగా నాలుగు బృందాలు గా విడిపోయి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్ ప్రత్యేకంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ అధికారులకు అవసరమైన సమాచారం ఇచ్చి సహకరించా లని సూచించారు. సర్వేలో ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా కుటుంబంలో చేరిన వారి పేర్లను నమోదు చేయడం ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందజేయడం జరుగుతుంద ని,ప్రస్తుతం అందజేసే డిజిటల్ కార్డులో మహిళలను కుటుంబ యజమానిగా పేర్కొనడం జరుగుతుందని చెప్పారు. నిష్పక్షపాతంగా పారదర్శకం గా సర్వే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ లక్ష్మణ్ బాబు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కాగా జరగాలి

**డిఎస్సికి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్స్ విచారణ**

**ఈ నెల 5 వ తేదీ వరకు మాత్రమే అవకాశం**

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 04:**
మెదక్ జిల్లాలో డి.ఎస్సి 2024లో అర్హత సాధించిన 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కాగా వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. డి.ఎస్సి 2024 లో 704 ఎంపికయ్యారని 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం స్థానిక జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతుండగా శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు. స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామక ప్రక్రియకి సంబందించి అర్హత సాధించిన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలన్నారు. క్యాలిపై అయిన అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడారు. కౌంటర్లను పరిశీలిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన కొరకు చేపట్టిన ఏర్పాట్లనుఅదనపు కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు.
ఎస్.ఏ.(స్కూల్ అసిస్టెంట్లు)లకు ఎస్.జి.టిటసెకండరీ గ్రేడ్ టీచర్లులకు,తెలుగు,హిందీ పండిట్‌లకు పి.ఈ.టి.లకు 13 కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు డీఈఓ వివరించారు. కాగా ఈరోజు వరకు మొత్తం 704 మంది అభ్యర్థులకు గాను 618 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి అయ్యిందని మిగతా వారు రేపు హాజరు కావచ్చని డి ఈ ఓ.తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా మేనేజర్ సందీప్ అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, గెజిటెడ్ హెచ్ఎంలు,స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలైన మంత్రాలను ప్రజలు నమ్మవద్దు

**జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 04:**
మెదక్ జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ ఆధునిక కాలంలో కూడా మంత్రాలు, మూఢ నమ్మకాలు రాజ్యమేలు తూనే ఉన్నాయి. క్రోధాన్ని రగిలిస్తున్నాయి. మనుషుల్ని బలిగొంటున్నాయి. ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానంతో పరుగులు పెడుతున్న తరుణంలో ఇలా మూఢ నమ్మకాలైన చేతబడి, బాణామతి మంత్రాల నెపంతో ఒక మహిళను అత్యంత దారుణంగా కొట్టి పెట్రోల్ పోసి నిప్పంటించి చంపడం చాలా దారుణమైన విషయమని ఈ సంఘటన సభ్య సమాజం తల తించుకునేలా ఉన్నదని మూఢ నమ్మకాలపై మెదక్ జిల్లా పోలీస్ కళా బృందం ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ప్రజల్లో మార్పు రావడం లేదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు చేపడతామని అన్నారు. అలాగే మూఢ నమ్మకాలు అనే మాట లోనే అర్థం తెలుస్తూ ఉంది. ఎటువంటి ప్రయోజనం లేకపోవడమే కాకుండా అవి పాటించే వారిని ఇతరులనూ కూడా ఇబ్బందికి గురి చేసే పద్ధతులను మూఢ



నమ్మకాలు అంటారని చేతబడి,బాణామ తి వంటి నమ్మకాలు తమకు వచ్చిన కష్టానికి అసలు కారణం క్షుణ్ణంగా ఆలోచన చేసి,అది పరిష్కరించుకునే ప్రయత్నం చేస్తే,ఆ కష్టం తీరుతుందని ఆలా కాకుండా తమపై ఎవరో కక్ష కట్టి మంత్రాలు చేస్తున్నారని నమ్మి,అందుకు విరుగుడుగా ఎవరో ఒకరిపై అనుమానం పెంచుకుని వారి పళ్ళు పీకించడం, రాళ్ళతో దాడి చేయటం వారిని కొట్టి చంపి వేయడం ఈ నమ్మకాల వల్ల కష్టాలు తీరకపోగా సమస్యలు ఎక్కువ అవుతాయని మనకు మన పక్కవారికి కష్టం కలిగించ నంత వరకు ఏ నమ్మకమైన పరవా లేదని శృతి మించితే సమస్యలు మొదలవుతాయని కాబట్టి ప్రజలు ఎవరు కూడా వీటిని నమ్మవద్దని ఈ సంఘటనకు బాధ్యులైన వారిని పై కఠినమైన చట్టాలను అమలు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఇలాంటి దూరాచారాలను పారద్రోలడానికి కళా జాత బృందాలు గ్రామాల కుల పెద్దలు కుల సంఘాలు,గ్రామ పెద్ద మనుసులు కూడా పోలీస్ వారితో సమన్వయంగా అవహగహన కార్యక్రమాలు చేపట్టి ఈ మూఢ నమ్మకాలను కూకటి వేళ్ళతో పారద్రోలీన ప్పుడే ఈ అపనమ్మకాలు పూర్తిగా రూపు మాపవచ్చని అన్నారు. అలాగే ఎవరైనా ఇక ముందు ఇలా చేస్తే వారి పైన కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

# ప్రయాణికులకు శుభవార్త

**ఓ.ఆర్.ఆర్ మీదుగా విజయవాడ వెళ్ళుటకు బస్సులను ప్రారంభించిన బిహెచ్ఇఎల్ డిపో మేనేజర్: ఓ.సుధా**




**నీలగిరి వార్త / పటన్ చేరువు**
బిహెచ్ఇఎల్ రామచంద్రపురం నుండి కొత్తగా ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ వెళుటకు నూతనంగా రెండు ఈ - గరుడ బస్సులను బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ ప్రారంభించారు. ఈ బస్సులు రామచంద్రపురం, బీరంగూడ,చందానగర్, మియాపూర్ ఎక్స్ రోడ్, నిజాంపేట్ క్రాస్ రోడ్, హౌసింగ్ బోర్డ్ మీదుగా జేఎన్ టియూ, హౌసింగ్ బోర్డ్, రైతు బజార్, మలేషియన్ టౌన్ షిప్, శిల్పారామం, సైబర్ టవర్స్, మై హెూమ్ భుజా, సైబరాబాద్ కమిషనరేట్, టెలికం నగర్, గచ్చిబౌలి మీదుగా ఓ ఆర్ ఆర్ నుండి విజయవాడ వెళ్లగలవు. దీనివల్ల విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ జామ్ సమస్య నుండి బయటపడి తొందరగా వెళ్ళుటకు అవకాశం ఉంది. ఈ బస్సులు ప్రతిరోజు రాత్రి: 9:30 మరియు 10:30 కి
బిహెచ్ఈఎల్ డిపో నుండి బయలుదేరును. కావున ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. టికెట్ల కొరకు టీఎస్ఆర్టిసి.ఇన్ అను ఆన్ లైన్ ద్వారా బుకింగ్ అవకాశం కలదు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొనగలరు.

# పల్లెల నుండి ప్రపంచ స్థాయికి క్రీడాకారులు ఎదగాలి

**సీఎం కప్పు పైన అవగాహన కల్పించడానికి టార్చి ర్యాలీ నిర్వహణ**

**మంబోజిపల్లి బ్రిడ్జి నుండి మెదక్ అవుట్ డోర్ స్టేడియం,వరకు టార్చ్ ర్యాలీ**

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**









**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 04:**
పల్లెల నుండి ప్రపంచ స్థాయికి అత్యుత్తమ ప్రతిభ కనపరిచే క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మెదక్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారణ ప్రోత్సహించాలని సీఎం కప్పు పైన అవగాహన కల్పించడానికి టార్చి ర్యాలీ అనే కార్యక్రమం మెదక్ బోర్డ్ నుండి అవుట్ డోర్ స్టేడియం వరకు టార్చ్ ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ ర్యాలీలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్ పేరుతో గ్రామస్థాయి, మండల స్థాయి,జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి లలో క్రీడలను నిర్వహించడం జరుగుతుంది. టార్చ్ ర్యాలీ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాన్నిచేపట్టామన్నారు. పల్లెల నుండి ప్రపంచ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి,డివైస్ ఓ వెంకటేశ్వర్లు,స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు క్రీడాకారులు,ఇంచార్జ్ రంగారెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు యువకులు పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణ ఫ్రీ లెఫ్ట్‌లను ప్రాధాన్యతగా చేపట్టాలి.



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా వాహనాలు ముందుకు సాగిపోయేలా ఆయా విభాగాలు సమన్వయంతో చర్యలు చేపట్టేందుకు జోన్ పరిధిలోని యశోద హాస్పిటల్ రోడ్డు వైడింగ్ పనులను త్వరితిగతిన పూర్తి చేయడం కోసం జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ జోయెల్ డేవిడ్ హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి వారి వారి విబాగా అధికారులతో కలిసి పర్యటించారు. వారి వెంట అధికారులు డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్రవంతి అలాగే ఏఈ ప్రశాంత్ మరియు మిగతా సిబ్బంది ఉన్నారు.

# జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి ప్రిన్సిపల్ జీవీ నరసింహారెడ్డి , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శోభ రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, సాంప్రదాయాలకు అత్యంత విశిష్టత ఉన్నది. బతుకమ్మ అనే పండుగ ద్వారా పూలను పూజించేటటువంటి గొప్ప సంస్కృతి ఈ తెలంగాణ ప్రాంతంలో ఉంది. అందుకే ఈ బతుకమ్మ పండుగను మనం తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటాం. విద్యార్థులు, యువతి యువకులు తమ మేధస్సుతో పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేస్తున్నారు. కేవలం అభివృద్ధి పరంగానే కాకుండా, ఎన్నో తరాలుగా మనకు పూర్వీకులు అందించినటువంటి సంస్కృతి, సాంప్రదాయాలను కూడా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే ఈ రోజు మనం ఈ పూలను పూజించే పండుగను, బతుకమ్మ పండుగను ఇంత విశిష్టంగా, ఘనంగా నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ టీం మరియు జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ టీం, జేఎన్టీయూ విద్యార్థులకు నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకురాలు చందన, ప్రసన్న, సుశ్రుత, స్పందన, సిరి, మృదుల, లాస్య, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వంట సామాగ్రిని అందచేసిన హోప్ ఫౌండేషన్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది కోసం హోప్ ఫౌండేషన్ వంట సామాగ్రిని అందచేయడం జరిగింది. శుక్రవారం అసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ ఆద్యక్షుడు కొండ విజయ్ తన చేతుల మీదుగా సామాగ్రిని ఆసుపత్రి సిబ్బందికి అందచేసారు, సిబ్బంది తో పాటు పేషంట్లు అత్యవసర సమయంలో సామాగ్రి ఉపయెగ పడుతుందని అలోచనతో అందచేసినట్లు, వాటర్ కూలర్ ను సైతం అందచేస్తానని కొండ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లభ్ హోప్ ఆద్యకుడు బసిరెడ్డి మధూసూధన్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ అన్నపూర్ణ, , శ్యామల , పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ జీవితాన్నిచ్చిన నిజామాబాద్ జిల్లాకు ఎప్పటికీ రుణపడి ఉంటా

- తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా జిల్లాలోని మెడికల్ కాలేజీకి సోనియా గాంధీ గారి పేరు పెట్టాలి
- జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి 5. లక్షల విరాళం ప్రకటించిన మధు యాష్కీ గౌడ్
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారి సన్మాన సభలో దీపా దాస్ మున్షి, మంత్రులు, పార్టీ నేతలతో కలిసి పాల్గొన్న మధుయాష్కీ గౌడ్





ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 4):

నాకు జన్మనిచ్చింది హయత్ నగర్ అయినా.. రాజకీయ జీవితాన్నిచ్చింది నిజామాబాద్ జిల్లా నేనని.. ఈ జిల్లాతో అనుబంధం తన జీవితాంతం ఉంటుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ నియమితులైన సందర్భంగా నిజామాబాదులో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి, పలువురు మంత్రులు , పార్టీ ముఖ్య నేతలతో కలిసి మధు యాష్కీ గౌడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో ఎదిగేందుకు అవకాశం కల్పించిన నిజా మాబాద్ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీలోనే అవకాశాలు లభి స్తాయని, వి.హనుమంతరావు, డి. శ్రీనివాస్, పొన్నాల లక్ష్మయ్య , తాజాగా మహేష్ కుమార్ గౌడ్ లాంటివాళ్ళు పీసీసీ అధ్య క్షులుగా కావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. డి శ్రీనివాస్ గారి తర్వాత మరోసారి నిజామాబాద్ కు అవకాశం రావడం సంతోషకరమన్నారు. బీఆర్ఎస్, బిజెపి లాంటి పార్టీలలో ఇలా బలహీన వర్గాలకు అవకాశాలు దక్కవని పేర్కొన్నారు.

తాను అమెరికా నుంచి తిరిగి వచ్చినప్పుడు నిజామాబాద్ జిల్లా మాచారెడ్డిపల్లి మండలంలో రైతుల ఆత్మహత్యల నివారణకు షబ్బీర్ అలీ గారితో కలిసి పని చేశానని, అప్పటినుండి జిల్లాతో అనుబంధం ఏర్పడిందన్నారు.

నేనైనా, మహేష్ కుమార్ గౌడ్ అయినా, ఇతర ఏ నాయకుడి లక్ష్యమైనా రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడమేనని, మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడమే లక్ష్యంగా మహేష్ కుమార్ గౌడ్ పార్టీని బలోపేతం చేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞతగా నిజామాబాద్ మెడికల్ కాలేజ్ కి సోనియా గాంధీ గారి పేరును పెట్టాలని మధుయాష్కి గౌడ్ ప్రతిపాదించారు. అదే విధంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని.. దాని నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు రూ. 5 లక్షలు తాను విరాళంగా అందిస్తున్నట్టు మధుయాష్కి గౌడ్ ప్రకటించారు.

తెలంగాణ రాకముందుకు జనం మనం అని చెప్పిన బీఆర్ఎస్ పార్టీ నేతలు.. అధికారంలోకి వచ్చాక ధనం మనం అనే నినాదంతో దోపిడీ పాలన కొనసాగించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకే ప్రభుత్వం ఏడాది కాలం కూడా ఉండదని అడ్డగోలిగా మాట్లాడారని ని.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటే గడ్డిపోసలు కాదు.. గడ్డపారలుగా నిలబడి పార్టీని కాపాడుకుంటారన్నది తెలుసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లాతో నా అనుబంధం ఎప్పటికీ ఉంటుందని.. జిల్లాలోనే నాకు ఇల్లు , ఆస్తులు ఆత్మీయులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

# మూసీ నది ప్రక్షాళన గురించి చర్చిద్దాం...సహకరిద్దాం...

ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడదాం

రైతులను కాపాడుకుందాం

హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 4):

హైదరాబాద్, నాగోల్‌లోని శుభం గార్డెన్స్‌లో శనివారం సాయంత్రం 4:00 గంటలకు జరుగబోయే మూసినది పరివాహక ప్రాంత రైతుల సమావేశానికి స్వచ్ఛందంగా రైతులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులకు, ముఖ్యంగా మూసి పరివాహక ప్రాంత రైతులకు, గత ప్రభుత్వాలు విస్మరించినటువంటి మూసీ ప్రక్షాళనను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మూసి ప్రక్షాళన అనే బృహత్తర కార్యక్రమాని కి శ్రీకారం చుట్టారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే రైతుల సహకారం అవసరం, మీ అందరూ నడుంబిగించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతన్నలను కోరారు.

ఈ మూసి జీవనది కింద తరతరాలుగా మనము వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాము. పూర్వం ఎంతో ఘన చరిత్ర కలిగిన మూసీ నది ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిర్మించుకున్న ఈ నది నీరు సాగు, తాగు, పాడి,మత్స్య అవసరాలకు ఉపయోగపడేది. హైదరాబాద్, రంగారెడ్డి సహా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు ప్రయోజనం కలిగేది. అంత గొప్ప చరిత్ర కలిగిన మూసీ నది నేడు మానవ తప్పిదాల వలన కాలుష్యమయంగా మారి దుర్గంధం వెదజల్లుతుంది. కలుషితమై పంటలు సరిగా పండడం లేదు, కొనే పరిస్థితి లేదని,పండిన పంటలను తినే పరిస్థితి లేదని అన్నారు. ఈ ప్రభుత్వం ఎస్టిపిలతో మురికి నీరును శుద్ధి చేసి గోదావరి జలాలతో నింపి, రైతులకు మంచినీరు అందించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని అన్నారు. మూసీ నదిని శుద్ధిచేసి పరివాహక ప్రాంత ప్రజలకు కాలుష్యం నుంచి విముక్తి కలిగించాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి గారు ముందుకు వెళుతుంటే,నేడు ప్రతిపక్షాలుకుట్రలు పన్ని అడ్డుకుంటున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులు రైతులను ప్రజలను తప్పుతోపట్టించి మూసి ప్రక్షాళన అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ప్రతిపక్షాల కుట్రలు తిప్పి కొట్టాలని కోరారు. ఒకప్పుడు నల్గొండ జిల్లా అంటేనే ఫ్లోరైడ్ గుర్తుకొచ్చేది, ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న జనాలు కళ్ళముందు కనపడేది, అట్లాంటి ఫ్లోరైడ్ సమస్యని నివారించుకోగలిగినాము. నేడు మానవ తప్పిదాల వల్ల కాలుష్యం అయిన మూసీ నదిని శుద్ధి చేసుకోలేమా, నేడు జరిగే సమావేశానికి హాజరై ప్రభుత్వానికి మద్దతు పలకాలని రైతులను కోరారు.



# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలి

సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లిలో డిజిటల్ కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయనున్న నేపథ్యంలో మున్సిపల్ వార్డుల్లోకి, గ్రామాల్లోకి వచ్చే అధికారులకు తమ కుటుంబాల సమాచారాన్ని అందజేయాలన్నారు. సర్వే బృందాలు తమ గ్రామాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి తమ సమాచారాన్ని అందజేయాలని ఆమె ప్రజలకు సూచించారు. ప్రస్తుతం ఉమ్మడిగా ఉన్న కుటుంబాలు విడిగా ఉండాలనుకుంటే కుటుంబ యజమానిగా ఉండవలసిన వారితో వేరుగా డిజిటల్ కార్డు పొందేందుకు సమాచారాన్ని సర్వే బృందాలకు తెలియజేసి నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. సర్వే బృందాలు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు కొందరు కుటుంబ సభ్యులు అందుబాటులో లేనట్లయితే డిజిటల్ కార్డు నిమిత్తం ఫోటోను తీసుకునేందుకు సమయం ఇచ్చి వివరాలు సేకరించాలని అధికారులకు సూచించారు.

క్షేత్రస్థాయి పరిశీలనలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఇడియం మహమూద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సీఎంరిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ధి: సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 4)

సిఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లోని పలువురు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి హాస్పిటల్స్ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయించి, పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను చెక్కులు మంజూరు చేయించారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని అన్నారు. ఎంతో మందికి వైద్య సేవల కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానంద్ రెడ్డి, జగదీష్ యాదవ్, బైర శంకర్, పండాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మంజీర రోడ్డుకు మహర్దశ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

**పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ప్రత్యేక చొరవతో నాడు రూ. 40 కోట్ల తో మంజీర మంచి నీటి నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది.**

**నేడు 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల తో నూతనంగా సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు రేపు శంకుస్థాపన చేయనున్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



హఫీజ్పెట్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ రేపు అనగా 05.10.2024 శనివారం నాడు ఉదయం 11 :00 %ూవీ% గంటల నుండి పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ , కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రూ 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది.

మొదటి ప్రారంభోత్సవం

1.హఫీజ్పెట్ ఫ్లై ఓవర్ నుండి విజేత సూపర్ మార్కెట్ వరకు మంజీర రోడ్డు లో రూ.197.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు

2.విజేత సూపర్ మార్కెట్( వైశాలి నగర్) ఎదురుగా ఉన్న మంజీర రోడ్డు నుండి మై హోమ్ జెవెల్ వెనుక గేట్ వరకు రూ.195.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు

3. ఆర్ టి సి కాలనీ నుండి జాతీయ రహదారి వరకు మురళీధర్ సొసైటీ రోడ్డు రూ.39.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందనితెలిపారు.

కావున హఫీజ్పెట్ డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పాత్రికేయ మిత్రులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెండో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాత గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రి దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం , గోపూజ, అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చండీ హోమం, రుద్ర హోమం తో పాటు బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బ్రాహ్మన పల్లి బ్రహ్మయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి దేవరశెట్టి సోమయ్య, సోమ శ్రీశైలం, యామా వెంకటేశ్వర్లు, బ్రాహ్మండ్లపల్లి దేవిదత్తు, మహంకాళి ఉపేందర్, కక్కిరేణి పద్మ,భక్తులు మనసాని రామమూర్తి, వాసా కృష్ణ, తుంగతుర్తి కేశవరావు, పాలవరపు రామమూర్తి, నూక రవిశంకర్ బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, అలంకరణ దాతలు తుంగతుర్తి కేశవరావు, గుండా వెంకటేశ్వర్లు, వుల్లి రవికుమార్, గజ్జి నాగేందర్, బత్తుల కౌసల్య. భక్తులు గర్రె ప్రభావతి, కంచర్ల లీల, తెడ్ల పల్లవి, ముదిరెడ్డి ప్రభావతి , ఓరుగంటి కనకరత్నం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేద్దాం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుదాం

### జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి



నీలగిరి వార్త హుజూర్ నగర్
సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఒక హాస్పిటల్ లో 'బి' పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని శైలజ అనే మహిళ శుక్రవారం జనచైతన్య ట్రస్ట్ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు 'బి' పాజిటివ్ డోనర్ పాలకూరి అజయ్ తో మాట్లాడి కోదాడ లోని తిరుమల బ్లడ్ బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి రక్తదానం చేయించడం జరిగింది. సకాలంలో స్పందించిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు,రక్తదానం చేసిన పాలకూరి అజయ్ లను పేషెంట్ బంధువులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పని అని,మానవులు సృష్టించలేరని, రక్తాన్ని దానం మాత్రమే చేయగలరని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు,మూడు పర్యాయాలు రక్తదానం చేయవచ్చుని, మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని, ప్రాణం నిలిపే సాయం రక్తదానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి,పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్,కాశివిశ్వనాధ్, ఇంజమూరి జయంత్,కుక్కడపు సాయి, చంటి,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి మాత అలంకారంలో స్వయం వ్యక్త కనకదుర్గ అమ్మవారు

నీలగిరి వార్త హుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి కోవెలలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజు అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులు దర్శమిచ్చారు. ఈ అలం కారంలో అమ్మవారు ముత్యం ,పగడం, స్వర్ణం, నీలం, శ్వేత వర్ణాలతో,అయిదు ముఖాలతో, ప్రతి ముఖంలో మూడు నేత్రాలతో, శిరస్సున చంద్రరేఖతో, దశ హస్తాలలో ఆయుధ, ఆభరణాలు ధరించి అమ్మవారు ప్రకాశించారు.సకల వేద మంత్రాలకు మూల శక్తిగా,వేద మాతగా ప్రసిద్ధి చెందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ,నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యా వందన అధిష్ఠానదేవత. ఈ గాయత్రి అమ్మవారి శిరస్సుపై బ్రహ్మ, హృదయ భాగంలో విష్ణువు, శిఖలో రుద్రుడు నివసిస్తారని ప్రసిద్ధి.అందుకే త్రిమూర్త్యాంశగా గాయత్రీదేవి వెలుగొందుతోందని,వరద, అభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారని ప్రతీతి. ప్రాతఃకాలంలో గాయత్రి దేవిగా,మధ్యాహ్న కాలంలో సావిత్రి దేవిగా,సాయం సంధ్యలో సరస్వతి దేవిగా పూజలు అందు కుంటుంది.వివిధ దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి రుద్ర గాయత్రి,లక్ష్మీ గాయత్రి, విష్ణు గాయత్రి అని గాయత్రీ మంత్రాన్ని కలిపి చెబుతారు. గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన పిదప దేవతలకు నివేదన చేస్తారు.గాయత్రీ మంత్రానికి అధిష్ఠాన దేవత సూర్యభగ వానుడు. కనుక గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల భక్తులకు సౌరశక్తి ప్రాప్తమౌతుందనీ, ఆరోగ్యం చేకూరుతుందని శాస్త్ర వచనం. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందని,గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందని పురాణాలు చెపుతున్నాయి. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ అమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం శివ నారాయణ, మంజుల కలుగుతాయని,సర్వ పాపాలు నశిస్తాయనీ,అజ్ఞానం తొలగిపోతుందని చెపుతారు మహాత్ములు.పెండ్యాల శివన్నారాయణ మంజుల దంపతులు సమర్పించిన వివిధ పుష్పాలతో మహిళలు అమ్మవారికి పూజలు నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారి ఉత్సవ మూర్తిని సుందరంగా అలంకరించి గుడిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య భజన కీర్తమండలి నిర్వహించిన భక్తి గేయాలు భక్తులను ఆకర్షించాయి. అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి, మహానీరాజనం మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**వింజమూరులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం**

**200 మందికి ఉచితంగా పరీక్షలు మందులు పంపిణీ**

**30 మందికి శాస్త్ర చికిత్స కు గుర్తించిన వైద్యులు**

**పేదల వైద్యమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం**

**కంటి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లయన్స్ క్లబ్ లక్ష్యం**

**నియోజకవర్గ వ్యాప్తంగా వైద్య విద్య ఆరోగ్య సేవా కార్యక్రమాలు**

**లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**




దేవరకొండ నీలగిరి వార్త
కంటి సమస్యతో బాధపడుతున్న ఎందరికో లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ అన్నారు. చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 మంది రైతులుకు కంటి పరీక్షలు నిర్వహించామని 30 మందికి శాస్త్ర చికిత్స చేయడానికి గుర్తించినట్లు తెలిపారు. చింతపల్లి మండలంలో మొట్టమొదటిసారిగా లయన్స్ క్లబ్ కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. కంటి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం లయన్స్ క్లబ్ పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి చిలుకూరి నిరంజన్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య,గాజుల రాజేష్ కుంచకూరి లక్ష్మణ్, వనం శ్రీను, గ్రామ డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పోల యాదయ్య, పులి కంటి భాస్కర్ ,నల్ల నరసింహ, నిమ్మ వీరయ్య, నిమ్మ శంకరయ్య ,అరకంటి



మైసయ్య, ఇరిగి శేఖర్, ఏర్పుల మల్లయ్య ,నిమ్మి చంద్రయ్య ,పోలే చిన్న, అరకంటి భార్గవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

**రెండవ రోజు గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గ మాత**

**ఆలయంలో సామూహిక కుంకుమార్చన**

**కనుక అభిషేకం**

**ప్రత్యేకంగా అమ్మవారికి అలంకరణ**

**అమ్మవారి పల్లకి సేవ**

**అన్న ప్రసాదం పంపిణీ**

**భారీగా హాజరైన మహిళలు భక్తులు**

**శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రులు**





దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు దుర్గామాత గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిందని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిందని తెలిపారు. ఉదయం దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం శిక్ష బృం దంచే పూజాతి కార్యక్రమాలు నిర్వహించి సామూహిక 100 మంది మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చామని ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో దంపతులు కొత్త అమర పూర్ణచంద్రరావు పద్మావతి, నేలటి కృష్ణయ్య శోభా రాణి ,రాచమల్ల వెంకటేశ్వర్లు ఆర్ వి టి గీత, రాచమల్ల జయ ప్రకాష్ శైలజ, వనపర్తి మురళి పద్మ , వీర బొమ్మ మోహన్ పావని, సముద్రాల చంద్రశేఖర్ పద్మ, కర్నాటి పురుషోత్తం రాజ్యలక్ష్మి, బిక్కు మల్ల లక్ష్మీనారాయణ మనెమ్మ , సముద్రాల సహదేవ్ విజయలక్ష్మి,వనం వెంకటేష్ నీరజ ,దంపతులు పాల్గొన్నారు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు నీల సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు

**పతాంజలి ఫ్రూట్స్ లిమిటెడ్ వారి ఆయిల్ పార్క్స్**

**తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు**

**రైతులు సాంప్రదాయ పంటలకు బదులు అధిక లాభాలు ఇచ్చే ప్రత్యామ్నయ పంట సాగు పై దృష్టి సారించాలి**

**ఒకసారి సాగు చేస్తే 25 సంవత్సరాల దాకా దిగుబడి**

**రైతులను లక్షాధికారులను చేయడమే లక్ష్యం**

**సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**






దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ పరిధిలో ఉన్న రైతు వేదికలో ఏర్పాటు చేసిన నల్గొండ జిల్లా ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు ఉద్యాన శాఖ వారి సహకారంతో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు. ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 25 సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టిసారించేలా చూడాలని ఉద్యాన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. త్వరలో రైతు రుణమాఫీ రైతు భరోసా నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,మాజి ఎంపీపీ జాని యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ నాయక్ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు రైతులు, హార్టికల్చర్ అధికారులు డిహెచ్ఎస్ఓ సాయి బాబా,ఏపీ డి శ్రీనివాసులు, హెచ్ ఓ రవికుమార్ నైట్ ఆఫ్ ఫామ్ కంపెనీ ఎల్జీ మెంట్ సుబ్బారావు, కొండపల్లి హెచ్ఆర్ఎస్ కిరణ్ రాజా గౌడ్, పతాంజలి డీజీఎం యాదగిరి, అధికారులు అనంతరెడ్డి నరసింహ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- కనీస వేతనం 18వేలు ఇవ్వాలి**

**- అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మాహాసభలో తుమ్మల వీరారెడ్డి**



నీలగిరి వార్త /అక్టోబర్ 4 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక సోమనాథ్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు వేతన%శీ% 18 వేలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంలో వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనం 18వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్గాలకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిందని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడీలతో సర్వేల పేరిట వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న అంగన్వాడీలు నిత్యం విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్య పాలవుతున్నారని చెప్పారు. రిపోర్టుల పేరిట అధికారులు వేధిస్తున్నారని దానిని మానుకోవాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన పౌష్టికాహారం సక్రమంగా అందేలా ప్రభుత్వం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షురాలిగా బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శిగా సైదమ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకులు రాధాబాయి, ప్రమీల, మంతి స్వరాజ్యం, రసీదా,అరుణ, విజయ్,ఝాన్సీ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**వృద్ధుల ఆశీర్వాదం పొందిన విశ్వలోచన**

**వృద్ధులకు భోజనం ఏర్పాటు**

దేవరకొండ నీలగిరి వార్త

హైదరాబాద్ కు చెందిన గుర్రం సాయి తేజ పద్మజాల కుమారుడు గుర్రం విశ్వలోచన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్నం భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా గుర్రం సాయి తేజ పద్మజ లు మాట్లాడుతూ తన కుమారుని పుట్టినరోజును వృద్ధుల సమక్షంలో జరిపి వారి శుభాశీస్సులు పొంది జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ లోచన్ నానమ్మ గుర్రం వాణి తాతయ్య గుర్రం కృష్ణ లు హాజరై మాట్లాడుతూ మనవడికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు విద్య ఉద్యోగ ప్రాప్తిరస్తు కలగాలని వృద్ధుల సమక్షంలో జన్మదినాన్ని నిర్వహించి వారి ఆశిస్తులను తెలియజేయడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో చేరుపెల్లి జయలక్ష్మి తాతమ్మలు ముసిని రాములు, ముసిని రామేశ్వరమ్మ, వృద్ధాశ్రమ మేనేజర్ పగిడిమర్రి జానకి తదితరులు పాల్గొన్నారు.





నీలగిరి వార్త:

మధ్యాహ్నం మన ఉమ్మడి జిల్లాకు చెందిన నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మొట్ట మొదటిసారిగా మన కామారెడ్డి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికిన ప్రభుత్వ సలహాదారి షబ్బీరు మరియు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ , మహిళ విభాగం, సేవాదళ్ విభాగం, ఎస్సీ సెల్ విభాగం, కిసాన్ సెల్, మున్సిపల్ చైర్మన్లు, ఎస్సీ సెల్, బీసీ సెల్, పట్టణ కాంగ్రెస్, అందరు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మన జిల్లాకు విచ్చేసిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు ,మరియు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డా అందరు కార్యకర్తలకు మంచి పదవులు రావాలని కోరడం జరిగింది.

## కుంటలో పడి యువకుడు మృతి



నీలగిరి వార్త:

ఎల్లారెడ్డి మండలం కొక్కొండ గ్రామానికి చెందిన కమ్మరి చిటు తేది 03.10.2024 నాడు మధ్యాహ్నం 01.00 గంటలకు బహిర్భూమికి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లినాడు. తిరిగి సాయంత్రం 6 గంటలకు వరకి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులందరూ గ్రామ చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికిన కనబడలేదు. తిరిగి తేదీ 04.10.204 నాడు ఉదయం ఏడు గంటలకు ఇతని తండ్రి కమ్మరి యాదగిరి గ్రామ శివారులో వెతుకుతుండగా సమయం అందాజా 10 గంటలకు గ్రామ శివారులో గల మేకల వారి కుంటలో తేలుతూ కనిపించినాడు. అతడిని ఒడ్డుకు తీసుకురాగా చనిపోయి ఉన్నాడు. మృతుడు బహిర్గుమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి ఈతరాక కుంటలో పడి మరణించినాడని మృతుడు తండ్రి ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

## శ్రీ శారద శరన్నవ రాత్రోత్సవాలలో భాగంగా బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీ శారద మాత దేవాలయంలో వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, ఆలయ అర్చకులు సతీష్ పాండే, అజయ్ పాండే, రమేష్ జ్యోషి , నాగరాజ్ శర్మ , పాండురంగ శర్మ ఆధ్వర్యంలో శ్రీ శారద శరన్నవ రాత్రో ఉత్సవాలు రెండవ రోజు ఉదయం ఐదు గంటల నుండి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యవచనం, ప్రధాన కలశ స్థాపన , అమ్మవారికి పల, పంచామృత అభిషేకం, దివ్య అలంకరణ , మహాగణపతి మూల మంత్ర హొమం, దంపతులచే యజ్ఞహొమం, అర్చనలు అభిషేకాలు మొదటి రోజు శ్రీ బాలాత్రిపుర సుందరి అలంకారంతో భక్తులందరినీ ఆకర్షించుకుంది. గణపతి మూల మంత్ర హొమం, సాయంత్రం సుహాసినులచే కుంకుమార్చన తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు మైపాల్ రెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు నిత్యర్చన అభిషేకాలు , దంపతులచే యజ్ఞ హొమాలు జరుగుతున్నాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, కోశాధికారి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు పెంటయ్య. సభ్యులు రాజ్ గంబీర్ రావు, లింగం, సందీప్ రమేష్, శ్రీనివాస్, శ్రీ శారద మాత మహిళా కమిటీ బృందం సభ్యులు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడుతూ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ సందడి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంట్లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటారన్నారు. బొడ్డెమ్మతో మొదలుకొని ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ లని తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా రంగు రంగుల పూలతో ప్రతి ఆడపడుచు బతుకమ్మలను పేర్చి ఆడుతారని పేర్కొన్నారు. బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తన సొంత జిల్లా నిజామాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంలో, మార్గమధ్యంలో కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల కేంద్రంలో గల టోల్గేట్ వద్ద ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు మహేష్ కుమార్ వెంట ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, డీసీసీ భారీ స్వాగత ఏర్పాట్లు చేయడంతో పాటు భారీ సభకు ఏర్పాట్లు చేశారు.
ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ నేను సామాన్య కుటుంబంలో జన్మించి ఒక కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్టీ పెద్దలకి ధన్య వాదాలు. ఈ స్థాయి పదవి రావడం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పథకాలను అమలు చేయడంలో విజయం సాధిం చడం ద్వారా గ్రామస్థాయి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించబోతుంది.
అనంతరం ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ మా ట్లాడుతూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుండి డి .శ్రీనివాస్ తర్వాత తిరిగి మహేష్ కుమార్ కి పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టే అవకాశం వచ్చింది .ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి డి. శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అదే విధంగా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కూడా ఆ రికార్డును బద్దలు కొట్టాలి. ఆ విధంగా కార్యకర్తలు పనిచేయాలి .ఇప్పటివరకు కార్య కర్తలు పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. ఇప్పుడు నాయకులు కార్యకర్త కోసం కష్టపడి వారిని పదవుల్లోకి తీసుకువస్తాం.కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత బలం ఎవరెన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ చెక్కుచెదరలేదు,
ఇప్పుడు మాకు కార్యకర్తలకు సేవ చేసే అవకాశం వచ్చిందని వారిని స్థానిక ఎన్నికల్లో గెలిపించుకుంటాం అని అన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే దాన్ని నెరవేరుస్తుంది అని రైతుల రుణమాఫీ చేస్తామన్నం ఎవరు కూడా అనుమానాలు పెట్టుకోవద్దు. ప్రతి ఒక్కరికి రెండు లక్షల వరకు ఉన్న రుణమాఫీ జరిగి తీరుతుంది. రెండు లక్షల పైన ఉన్నవారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తాం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ అందిస్తాం. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో డిజిటల్ కార్డు అందిస్తాం దాని ద్వారానే హెల్త్ కార్డు మరియు రేషన్ అన్ని సదుపాయాలు దాంట్లోనే పొందుపరుస్తాం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మరియు మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానంతో పాటు స్వీట్లు మరియూ చీరల పంపిణీ

### 1258 రోజులుగా పేదలకు అన్నదానం

### అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్
దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1258 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున శివపురం రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలు నుండి పెద్ది రాజు చైతన్య దంపతులు వీరి కూతురు చిన్నారి శ్రీమయి కుమారుడు శ్రీహిత్ పాత విశ్వేశం హైమావతి వెం కటరావు పల్లి నుండి నక్క శ్రీకాంత్ సంతోష దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పొలాస రాజేందర్ ప్రతాప నటరాజు చల్లా సత్తయ్య నక్క వేణు సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవర్తన తీరును ఖండిస్తూ నిరసన ర్యాలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ఎస్సీ వర్గీకరణ పై మాట తప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవర్తన తీరును ఖండిస్తూ ఈనెల 9వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో నిరసన ర్యాలీ ఉంటుందని ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధాల సంఘాలు ఆధ్వర్యంలో ఆర్. అండ్. గెస్ట్ హౌస్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగాని లక్ష్మి, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై మాట తప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఖండిస్తూ ఈనెల 9వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కత్తి పద్మారావు , జిల్లా సీనియర్ నాయకులు బాలరాజు, బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జి సాయికుమార్, పాల్వంచ మండలం అధ్యక్షులు భూమేష్, పరిధి పేట గ్రామ అధ్యక్షులు దేవర లక్ష్మణ్, సలహాదారులు రవీందర్, భవానిపేట స్వామి, మాచారెడ్డి మండల అధ్యక్షులు రమేష్, రామారెడ్డి మహిళా అధ్యక్షురాలు లావణ్య, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో సామూహిక కుంకుమార్చనలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి:
నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులో గల శ్రీ రేణుక మాతా టెంపుల్లో నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు గాయత్రి దేవి అలం కరణ సామూహిక కుంకుమార్చన పూజలు వైభవంగా జరిగాయి. ఈ కా ర్యక్రమంలో గుడి అధ్యక్షులు ఉప్పల్ గోపి గౌడ్ దంపతులు. మోతే సతీష్ గౌడ్ దంపతులు .రెడ్డి పేట రామ చందర్ గౌడ్ దంపతులు. కొడిపాక బాలరాజు గౌడ్ దంపతులు .మోతే బాల్ రాజా గౌడ్ బొంపల్లి యాదగిరి గౌడ్ దంపతులు. ఆలయ అభివృద్ధి కమిటీ మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ అర్చన కార్యక్రమం విజయవంతం చేశారు.

## చికోటి ప్రవీణ్‌కు మతోన్మాద శక్తి నుంచి రక్షణ కోసం పిటిషన్ ఇచ్చిన అభిమానులు



నీలగిరి వార్త:

ధర్మరక్ష సంస్థ వ్యవస్థాపకులు %ద%రాష్ట్ర బీజేపీ నాయకులు డా. చికోటి ప్రవీణ్ గారికి మతోన్మాద శక్తుల నుండి ముప్పు పొంచి ఉండటం వల్ల వారికి రక్షణ కల్పించాలని కోరుతూ ఈ రోజు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ శ్రీ సీవీ ఆనంద్ గారిని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసిన ధర్మ రక్ష సంస్థ %ద%టీం ప్రవీణ్ చికోటి సభ్యులు.

## ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం నూతన బ్రిడ్జి పనులు ప్రారంభించిన నాగిరెడ్డిపేట్ మండల ఉపాధ్యక్షుడు

నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని నాగిరెడ్డిపేట గ్రామ ప్రజలకు తెలియజేయడమైనది ఏమనగా శాసన సభ్యులు మన మదన్ మోహన్ ఆదేశా నుసారం నాగిరెడ్డిపేట గ్రామంలోని పోచారం ప్రధాన కాలువ పైన బ్రిడ్జి పనులు ప్రారంభమవుతున్నాయి. కావున బ్రిడ్జి పనులు జరిగినన్ని రోజులు గ్రామ ప్రజలకు రాకపోకల్లో అంతరాయం ఏర్పడుతుంది. కాబట్టి ఇట్టి విషయంలో కాంట్రాక్టర్ అలాగే ప్రభుత్వానికి సహ కరించగలరని గ్రామ ప్రజలకు కోరడ మైనది బ్రిడ్జి పనులు రెండు మూడు రోజుల్లో పూర్తవుతుంది కాబట్టి ఈ రెండు మూడు రోజుల్లో ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేసుకోవా ల్సిందిగా గ్రామ ప్రజలకు కోరడమైనది మీ సహకారంతో పెద్ద బతుకమ్మ పండుగ వరకు బ్రిడ్జి పని పూర్తవుతుందని తెలియజేస్తున్నాం. అనిలక్ష్మణ్ ఠాగూర్ నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షులు మరియు కాంట్రాక్టర్. దయచేసి ప్రతి ఒక్కరికిపేరుపేరునా తెలియ జేస్తున్నాం. ప్రతిఒక్కరు సహకరించగలరని మా యొక్క మనవి అని తెలియజేయడం జరిగింది.

## ఈవీఎం, వివిపాట్ గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈ.వీ.ఏం. వివిపాట్ గోదామును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఎం., వివిప్యాట్ నిల్వ చేసిన గోదామును శుక్రవారం రోజున కలెక్టర్ పరిశీలించారు. ఈ తనిఖీ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు మదన్ లాల్ జాదవ్ (ఆమ్ ఆద్మీ పార్టీ), ఆర్.సంతోష్ రెడ్డి (బి. జె. పి), కాసీమ్ అలీ (టీ. డి. పి), ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ బాయి, డిప్యూటీ తహసీల్దార్లు ఎన్.అనీల్, బి. ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు ఐదు ఎల్ఓసి లు మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ నియోజకవర్గ జిల్లా పరిధిలో ఒకేరోజు 11 లక్షల విలువ గల ఐదు ఎల్ఓసిలు మంజూరు అయ్యాయి ఆపద ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని సంప్రదించగానే తమకు ఎల్ఓసిలు మంజూరు చేయడం పట్ల వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శస్త్ర చికిత్సలకు ఎల్ ఓ సిల మంజూరు ఎంపీ వద్దిరాజు సిఫారసు



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్, 4:
అనారోగ్యంతో బాధపడుతూ.. శస్త్ర చికిత్స చేయించుకునే స్తోమత లేని ఇద్దరికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాదితులకు చెరో రూ. 2 లక్షల రూపాయల చొప్పున
మొత్తం రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందేలా చేశారు. ఈ మేరకు వారికి ఎల్వోసీ మంజూరు పత్రాలు అందజేసి.. శస్త్ర చికిత్సకు సాయ పడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ములకలపల్లి మండలం వేపలగడ్డకు చెందిన వై. వెంకటేశ్వర్లు, కొణిజర్ల మండలం పెద్ద గోపతి గ్రామానికి చెందిన బి. హారికలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వేర్వేరుగా.. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స కోసం వెళితే.. హైదరాబాద్ కు వెళ్లాలని సూచించారు. ఈ మేరకు నిమ్స్ ఆసుపత్రిలో సంప్రదిం చడంతో.. శస్త్ర చికిత్స చేయాలని అందుకు భారీగా ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో ఆ కుటుంబాలు వైద్య సాయం కోసం ఖమ్మంలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సంప్రదించారు. ఎంపీ రవిచంద్ర సిఫారసు మేరకు.. తెలంగాణ ప్రభుత్వం చెరో రూ. 2 లక్షలను మంజూరు చేస్తూ.. ఎల్వోసీలు జారీ చేసింది. వీటిని ఎంపీ రవిచంద్ర కార్యాలయ సిబ్బంది బాధితులకు అందజేశారు.

## మృతుడి కుటుంబానికి తోట ఆర్థిక సహాయం

### శ్రీనివాస్ మృతికి నివాళులు



ఖమ్మం, నీలగిరి వార్త, అక్టోబర్ 4:
నగరంలో 48 వ డివిజన్ సారధి నగర వాసి రాసకచ్చుల శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు. వారి మృతికి తక్షణ సాయం గా కుటుంబానికి మాజీ కార్పొరేటర్ తోట రామారావు 5 వేల రూపాయలు అందచేసి వారి ఔదార్యాన్ని తెలియచేసారు.. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ ఖమ్మం నగరం సారధి నగర్ లో శ్రీనివాస్ మృతి బాధాకరమన్నారు ఇటీవల కాలం మరణాలు సంభవించడం చాలా బాధగా ఉందన్నారు వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయం ఏమైనా ఉంటే తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివిజన్లోని ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించి ప్రజల్ని బాధ్యత ప్రజలను ఆదుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్,అజీజ్ బేగ్, నరసింహారావు, గుత్తి నవీన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

## ఆదివరలక్ష్మి వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శనంచేసుకున్న సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 04

మునగాల: హుజూర్నగర్ నియోజకవర్గపరిధిలో బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న. శ్రీ శాల్మిలికంద. ఆదివరహాలక్ష్మినరసింహ వేణుగోపాలస్వామిదేవాలయాన్ని సందర్శించి. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజాకార్యక్రమంలోపాల్గొని తదుపరి గోమాతపూజా కార్యక్రమంలో పాల్గొని ఆలయ విశిష్టతను,తెలుసుకొని. అక్కడ జరుగుతున్న.దేవాలయఅభివృద్ధి. నిత్యం జరుగుతున్న.పూజా కార్యక్రమాలు,తెలుసుకోవడం జరిగింది. అక్కడ ప్రత్యేకత శ్రీ అనంత పద్మనాభస్వామి కొలువై ఉండడం. ప్రత్యేకత.కాకతీయుల నాటి కాలంలో .రాతికట్టడాలతో నిర్మించిన అతి పురాతనమైన దేవాలయం.అట్టిదేవాలయానికి. సుమారుగా 500 ఎకరాల. పైగా భూమి ఉన్నది.గతంలో,అక్కడ. కూడా కనీసం కౌలు కూడాఇవ్వని పరిస్థితి.దాంతో.అదే గ్రామానికి చెందిన.కొందరు రైతులు. మరియు ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ శ్రీ బొల్లం లింగయ్య యాదవ్,అట్టి భూములపై సుదీర్ఘ పోరాటంతర్వాత. గౌరవ హైకోర్టు దేవాలయం,కు కౌలుఇచ్చే విధంగా.తీర్పుఇచ్చింది. అప్పటినుంచి ప్రతి ఏటా రైతులు. కౌలు ఇస్తుండటంతో. ఆలయం దినదిన అభివృద్ధి చెందుతుంది. అక్కడ దేవాలయం ఈవోకు ప్రత్యేక కార్యాలయం. అదే విధంగా రికార్డు గది.ఇక్కడ దేవాలయ ప్రధాన అర్చకులకు.ప్రత్యేక వంటశాల. 11 మంది సిబ్బంది.వచ్చిన భక్తులకు ప్రతిరోజు.రెండురకాల నైవేద్యాలు.చాలాఅద్భుతంగా ఉన్నాయి. అక్కడ గ్రామ ప్రజలతో పాటు నాయకులకు. దేవాలయం అభివృద్ధి చెందాలన్న తపన ఆరాటం భగవంతుడిపై నమ్మకం పూర్తి విశ్వాసంతో. కలిసికట్టుగా ఆలయం అభివృద్ధి చేయాలన్న సంకల్పం బలంగా ఉంది.ఇంకా ఈరోజు విశేషమేమిటంటే.ఈరోజు నూతన పాలకవర్గం కొలువు తీరింది,ఈకార్యక్రమంలో,ఆలయ ఈవో లక్ష్మణరావు.మేళ్లచెరువు ఈవో గుజ్జుల కొండారెడ్డి.హుజూర్నగర్ నియోజకవర్గనాయకులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్. యరగాని నాగన్న ,ఈడుపుగంటి సుబ్బారావు. దొంగరి వెంకటేశ్వర్లు,తదితర నాయకులు.నూతనకార్యవర్గ సభ్యులు.పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటండి .. పర్యావరణాన్ని కాపాడండి

### ఇంటింటికి పూల మొక్కలు

### కార్పొరేటర్ గోవిందమ్మ పిలుపు



ఖమ్మం, నీలగిరి వార్త అక్టోబర్ 4:
ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం లోని ప్రతి డివిజన్లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికి పలు పండ్ల, పూల మొక్కలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా స్థానిక సారధి నగర్ 48 వ డివిజన్లో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ మహి ళలకు ప్రభుత్వ పాఠశాలల వారికి పలుచోట్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మొక్కను మన కుటుంబ సభ్యుల వలే సంరక్షించాలని అన్నారు నాటిన మొక్కలు మనకు ప్రాణవాయువుగా ఉపయోగపడతాయని, పచ్చదనం పరిశుభ్రతకు నాంది పలుకుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోటరామారావు, వంగాల వెంకట్ , చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, అజీజ్, షమ్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన

### అందరికి అందుబాటులో సోలార్ సిస్టం



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
విద్యుత్ ను 300 యూనిట్స్ ఆపై వినియోగించే ప్రతి ఒక్కరూ సోలార్ సిస్టం ద్వారా కరెంటు బిల్లులు లేకుండా విద్యుత్ ను పొందవచ్చని, ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బుల్లితెర నటులు లోహిత్ కుమార్,వీణ పొన్నప్ప, హీరో వెంకట్ అన్నారు. సౌర శక్తిని ఉపయోగించి మీ ఇంటిపై సోలార్ ప్యానల్స్ నెలకొల్పడం ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా ప్రతి ఇంటికి 78 వేల రూపాయల సబ్సిడీని పొందవచ్చునని తెలిపారు. ప్రజలు అనేక రకాలుగా విద్యుత్తును ఉపయోగించుకుంటున్నారని, కానీ అంతే భారీ స్థాయిలో విద్యుత్తును ఉత్పత్తి చేయుటకు ప్రభుత్వాలకు కష్టతరంగా ఉన్నదని, కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ ను పెట్టుకొని దేశ భవిష్యత్తుకు సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేటకు చెందిన శివ సాయి మార్కెటింగ్ వారు చక్కటి ప్యానల్స్ని 30 సంవత్సరాల వారంటీతో అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి చక్కటి నాణ్యమైన సోలార్ సిస్టం ని అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బుల్లితెర నటులు లోహిత్ కుమార్, బుల్లితెర నటి వీణ పొన్నప్ప, హీరో వెంకట్, శివ సాయి మార్కెటింగ్ కంపెనీ ఎం.డి బుద్ధా. శ్రీనివాస్ గుప్తా, బైరు రమేష్, .భాస్కర్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ అల్లం నాగరాజు, గోవింద్ రెడ్డి , గెల్లి.రాంప్రసాద్, తొణుకునూరి సంతోష్, జి శ్రీనివాస్, జి .రమేష్ నటీనటులు పాల్గొన్నారు.

## అనుమతి లేని గ్రామపంచాయతీ లేఔట్స్ ప్లాట్ల విచారణ

### విచారణసమయంలో దరఖాస్తుదారులు తమ వద్దఉన్న ఆధారాలను చూపవలెను జిల్లాఉపకార్యనిర్వాకాధికారి మండల ప్రత్యేకఅధికారి శ్రీమతి బి శిరీష



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 04
మునగాల:జిల్లాకలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్,ఆదేశాల మేరకు మునగాల మండలంలో అనుమతి లేని గ్రామ పంచాయతీ లేఔట్స్ ప్లాట్లు రెగ్యులరైజేషన్ లో భాగంగా మొత్తం 1158 దరఖాస్తులు వచ్చి ఉన్నాయి అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు రెవెన్యూశాఖ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు విచారణలు జరుపుచున్నారు, విచారణ సమయంలో దరఖాస్తుదారులు అందుబాటులో, ఉండితమ వద్దనున్నఆధారాలను చూపవలసిందిగా కోరనైనది మరియు రెగ్యులరైజ్ చేసుకోవాల్సిందిగా కోరనైనది ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాఉపకార్యనిర్వహణాధికారి మరియు మండల ప్రత్యేకఅధికారి శ్రీమతి బి శిరీష, మునగాల,ఆకుపాముల, గ్రామాలలో పరిశీలనజరిపినారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఇరిగేషన్ ఏఈ వినయ్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, రెవిన్ ఇన్స్పెక్టర్లు నాపరాజు రామారావు, మరియు పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్,నాగరాజు, వెంకటేశ్వర్లు, కవిత, పాల్గొన్నారు.

## గృహిణిగా,ఎంపీటీసీగా బడి పంతులమ్మ రాణించిన జెట్టి ఇందిర

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 04



మునగాల:ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇద్దరు పిల్లలతో ఇంట్లో పని అయినా పట్టుదలతో ప్రయత్నించి చివరకు విజయంసాధించనుంది. ఒకేసారి మూడు ప్రభుత్వ కొలవులను సాధించి జిల్లాకుచెందిన యువతి అబ్బురపరిచారు. జిల్లాలోని మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన జెట్టి ఇందిర గతంలో ఎంపీటీసీ గా గెలిచి గ్రామానికి సేవలందించింది. గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ,ఇంట్లో ఇద్దరు చిన్న పిల్లలను చూసుకుంటూ మరోపక్క తన లక్ష్యాన్ని సాధించాలని పట్టుదలతో మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాదించనుంది. గత కొద్ది రోజుల క్రితమే ఆమె గురుగుల టీజీటీ అనంతగిరి మండలం పాఠశాలకు ఎంపికై విధులు నిరహిస్తున్నారు. ఇటీవల వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ లో ఎంపికకు సిద్ధంగా ఉన్నారు, మరోపక్క డీఎస్సీ లో ఎస్జీటీ లో ను అవకాశం దక్కనుంది. అంతేకాకుండా తదుపరి గ్రూప్ 1 కూడా సాధించి సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఇందిర తెలిపారు. కాగా మూడు ఉద్యోగాలు సాధించినందుకు గ్రామస్తులు ఆమెను అభినందించారు. తన విజయం వెనక తన భర్త నూకమల్ల రామకృష్ణ కృషి ఎంతో ఉందని తను అలా ప్రోత్సహించడం వల్లే తాను విజయం సాధించినట్లు తెలిపారు. తన భర్త ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కోరికను ఆమె నెరవేర్చడం పట్ల ఆనందం వ్యక్తపరు స్తున్నారు. మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉన్నత కొలువులు సాధించాలని పలువురు కోరుకున్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### భారీ ట్రాఫిక్ జామ్ సంఘటన స్థలాన్ని చేరుకున్న మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 04

మునగాల: సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల గ్రామం వద్ద, జాతీయరహదారిపై తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది.ఈరోడ్డు ప్రమాదంలో మూడు బస్సులు, ఒక డిసిఎం వాహనం ఉన్నాయి. హైదరాబాదు నుంచి విజయవాడ వైపు వెళుతుండగా, ఆకుపాముల వద్ద, బస్సును ఢీ కొన్న డీసీఎం వాహనం.డీసీఎం వెనుక నుంచి వస్తున్న రెండు బస్సులు ఒక వాహనానికి మరొక వాహనం ఢీ కొనడంతో, జరిగిన రోడ్డుప్రమాదం.ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్కు కాలు విరిగిపోగా, బస్సులో ప్రయాణిస్తున్న, ఒక చిన్న పాపకు స్వల్ప గాయాలు కాగా, మిగిలిన ప్రయాణికుల అందరూ సురక్షితంగా ఉన్నారు.
భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో.. సంఘటన స్థలానికి చేరుకున్న మునగాల పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది, క్షతగాత్రులను కోదాడ హాస్పిటల్ కు తరలించారు.
వెంటనే స్పందించిన మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మరియు ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకొని ప్రయాణికులను, సురక్షితంగా వారి గమ్య స్థలాలకు తరలించి, ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.



## త్వరలో 'ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్4:
తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య పర్యవేక్షణలతో ఖమ్మం జిల్లాలోని ప్రముఖుల వ్యాసాలతో త్వరలో ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక సంకలనాన్ని తీసుకరానున్నట్లు కోర్ కమిటీ కన్వీనర్, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కోర్ కమిటీ ఏర్పడినట్లు తెలిపారు. కన్వీనర్గా వురిమళ్ల సునంద, సభ్యులుగా సయ్యద్ షఫీ, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ ఉంటారని తెలిపారు. ఖమ్మం జిల్లా నైసర్గిక స్వరూపం, ప్రాచీన చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, పర్యాటక ప్రదేశాలు, పురాతన దేవాలయాలు, సాగు, తాగునీటి వనరులు, వ్యవసాయం-అనుబంధ పరిశ్రమలు, అడవులు, పారిశ్రామీకరణ, విద్యా, వైద్య రంగం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జిల్లా పాత్ర, జిల్లా అభివృద్ధిలో రాజకీయ నాయుకుల పాత్ర, మహిళాభ్యుదయం, సాహిత్యాభివృద్ధి తదితర అంశాలపై ఈ పుస్తకంలో వ్యాసాలుంటాయని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని ప్రముఖులతో వర్క్షాప్ నిర్వహించనున్నట్లు సునంద తెలిపారు.

## పంట రక్షణలో సూచనలు ఇచ్చిన వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర





ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 4.
ముదిగొండ మండలంలోని గంధసిరి గ్రామంలో పత్తి మిర్చి మరియు వరి పంటలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర పరిశీలించారు .కురిసినటువంటి అధిక వర్షాలకు ప్రత్తిలో రసం పీల్చు పురుగులు, గులాబీ రంగు పురుగు ఆశించినట్లు గుర్తించారు . రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0. 3 నుంచి 0.4 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు .కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి మరియు %ర్తీవజ్ూశీ%సైక్లిన్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు .గులాబీ రంగు పురుగు నివారణకు వేప నూనె 1500 %జూజూఎ% 5 మిల్లీ లీటర్లు లీటర్ లేదా ప్రొఫెనోపాస్ 2 మిల్లీ లీటర్లు లేదా లాండాసైహాలేత్రిన్ 1 మిల్లీమీటర్ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ప్రస్తుతం వరిలో ఆకుముడత ఆశిస్తున్నట్లు గమనించారు దాని నివారణకు కారటప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాన్ ట్రా నీలి ప్రోలు 0.3 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు పైరును గమనిం చుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే వీటినుంచి బయట పడే అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి

నీలగిరి వార్త పాలకీడు



లారీ డీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం పాలకీడు మండలం కల్మెట్ తండా గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం నాడు ఉదయం 9 గంటల సమయంలో కల్మెట్ తండా గ్రామానికి చెందిన దరావత్ శివరామ్ తండ్రి సక్రు నాయక్ దామరచర్లలో గల తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి తిరిగి కల్మెట్ తండా లోని తన నివాసానికి వస్తుండగా కల్మేట్ తండా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకునే సమయానికి జానపాడు దర్గా వైపు వెళుతున్న టీఎస్ 05 యు ఎఫ్ 3447 నంబర్ గల లారీని నడుపుతున్న డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి టక్కరు ఇవ్వగా వ్యక్తి అక్కడికకడే మృతి చెందాడు. పోస్టుమార్టం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించామని లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనదనీ ఎస్సై లక్ష్మీ నర్సయ్య తెలిపారు.

## వేములవాడ రాజన్న గోశాలలో ఐదు కోడెలు మృతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రాజన్న సన్నిధిలో రాజన్న కు ప్రీతికరమైన కోడె లను అనారోగ్యం రాగానే గుట్టు చప్పుడు కాకుండా గోవులను మూల వాగులో పూడ్చిన ఆలయ సిబ్బంది కోడెల సంరక్షణ పట్ల ఆలయ అధికారుల చిన్న చూపు గతంలోనూ పలుమార్లు కోడెలు మృత్యువాత పడిన పట్టించుకోని వైనం అని వేములవాడ పట్టణ ప్రజలు గుసగుస లాడుతున్నారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి గోశాల లో వాస్తవంగా జరిగిన నిజాలని ప్రజల్లోకి తీసుకురావాలని వేములవాడ రాజన్న భక్తులు ప్రజలు కోరుతున్నారు.